VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం.193

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ శనివారం జ్యేష్ఠం 24-1880 [జూన్ 14-1958] * సంచిక 84

ఐక్యరాజ్యసమితి పరిశీలకవర్గ నియామకానికి ప్రతిపక్షం షరతు

నీరట్, జూన్ 12

ఐక్యరాజ్యసమితి పరిశీలకవర్గంలో భారతదేశ ప్రతినిధినూడ ఉంటే, అటువంటి రాయబారవర్గ నియామకానికి తాము అంగీకరిస్తామని సిబనాడ్ ప్రతిపక్షనాయకుల నేత్యాను సలాం నేడు అన్నారు.

కార్మికులపై బాష్పవాయు ప్రయోగం

బొంబాయి, జూన్ 12

ప్రిమియర్ ఆటోమొబైల్ ఫ్యాక్టరీ ఎదుట పికెటింగ్ చేస్తున్న కార్మికులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఇరవై నిరసన ఉద్యోగాలకు కార్యదర్శి శ్రీ ఆర్. కె. మెహతా, సుమారు 25 మంది కార్మికులు అరెస్టు అయినారు. కొత్తపనివారికి రక్షణగా వస్తున్న పోలీసులపై కార్మికులు రాళ్ళు విసిరారని పోలీసులంటున్నారు.

పశ్చిమ బెంగాల్లో ఆర్థిక సంక్షోభం ?

శాసనసభలో ప్రతిపక్షాల విమర్శ

కేంద్రం చిన్నచూపు చూస్తున్నదని ముఖ్యమంత్రి బి. సి. రాయ్ ఫిర్యాదు

కలకత్తా, జూన్ 12

పశ్చిమ బెంగాలులో ఆహార కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నవనీ, నిరుద్యోగం తీవ్రమయిందనీ రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అవసరాలను కేంద్రం ఏమాత్రమూ ఖాతరు చేయడం లేదని ముఖ్య మంత్రి శ్రీ బి. సి. రాయ్ కూడా వాపోయారు.

పశ్చిమబెంగాల్‌ని ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం రాష్ట్ర ఆర్థిక రంగంలోని అన్ని శాఖలనైన దుష్ప్రభావాన్ని కలిగిస్తుందని రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ఆహార కొరత, హెచ్చుధరలు, నిరుద్యోగ తీవ్రత, వివిధ పరిశ్రమల్ని ఎదుర్కొంటున్న కష్టాలు, రాష్ట్ర ప్రణాళికలో కోత - యిలా నేడు రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్యలు.

కేంద్రంపై బి. సి. రాయ్ విమర్శ

పశ్చిమ బెంగాల్ కోర్కెల్ని కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రమూ ఖాతరు చేయడంలేదని ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌కూడా కేంద్రాన్ని విమర్శించారు. ఇటీవలనే నెహ్రూ కలకత్తావచ్చారన్ని "మృతనగరం"గా చిత్రించినందుకు ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలిపితే శ్రీ రాయ్ కూడా ఆ నిరసనలో ఏకీభవించారు.

జ్యోతిబాస్ విమర్శ

రాష్ట్ర బడ్జెట్ ప్రణాళికకు అనుగుణంగా లేదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాస్ అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరాటికి రాష్ట్ర ప్రణాళికలోని 157.67 కోట్ల రూపాయల్లోను ప్రభుత్వం 88.66 కోట్లు ఖర్చు చేస్తుంది. అంటే ముత్తం కేటాయింపులో 58 శాతం ఖర్చు చేస్తుందన్నమాట. మరో వైపునుండి చూస్తే, కాలిస్తున ఉత్పత్తి, ఉద్యోగ వ్యవహారాలు తదితర ప్రధాన ప్రణాళికా లక్ష్యాలు నెరవేరకుండానే మిగిలి పోతాయని శ్రీ జ్యోతిబాస్ విమర్శించారు.

ఆహారవిధానం

రాష్ట్రంలో ఆహార సంక్షోభం తీవ్రంగా వుంది. ఈ తీవ్రపరిస్థితి చూస్తే మన కొరత విషయం బోధపడుతుంది.

అసలు ప్రణాళిక, లక్ష్యం - అదనపు ఆహారోత్పత్తి 9.33 లక్షల టన్నులు కావాలని. కాని 1956 నాటికి జరిగిన అదనపు ఆహారోత్పత్తి 2.11 లక్షల టన్నులు మాత్రమే.

రాష్ట్ర ద్వితీయ ప్రణాళిక లక్ష్యం 3.85 లక్షల అదనపు భూమి సేద్యం కావాలంటే, 1956 సం. ఆఖరుకు 87 వేల ఎకరాలు మాత్రమే ఇరిగేషన్ సౌకర్యాలు లభ్యమవుతాయట.

పరిశ్రమల సంక్షోభం

1958 సం. మొదటివిడ సెలవ్లోను రాష్ట్రంలోని అనేక కాటన్, జట్టు పరిశ్రమలు, ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలు తదితర వ్యాపార సంస్థలు దాదాపు మూసివేయబడ్డాయనే చెప్పాలి. ఫలితంగా 20 వేల మంది కార్మికులు నిరుద్యోగులైనారు. ప్రధానంగా బిర్లా 'టెక్స్‌టైల్' కంపెనీల లాంటి కార్మికుల్ని తొలగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

పన్నుల ద్వారా రాయ్‌ప్రభుత్వం 15 కోట్ల రూపాయల్ని సంపాదించ కట్టినా, యింకనకు పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించలేదు. వున్న పన్నులు చాలక వచ్చే రెండు సంవత్సరాలలోను మరో 16 కోట్ల రూపాయల పన్నులను విధించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు డాక్టర్ రాయ్ తెలిపారు. (ఐ. పి ఏ)

ఐసెన్ హోవర్‌కి కృశ్చేవ్ సరికొత్త లేఖ

వాషింగ్టన్, జూన్ 12

సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేటిరాత్రి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కి సరికొత్త లేఖ వ్రాశారని, అది శిఖరాగ్ర సమావేశాన్ని గూర్చి వ్రాసిన లేఖ అయి వుంటుందని అమెరికా విదేశాంగ శాఖవారు తెలిపారు.

ఈలేఖ 18 పేజీలువుందని, మరో 20 పేజీల అనుబంధాన్ని కూడా దానికి జతచేర్చివుందని విదేశాంగ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఈ లేఖను రష్యన్ నుండి అనువదిస్తున్నారు.

'జర్మనీ తాటస్థ్యానికి నేను వ్యతిరేకిని'

అట్లాంటిక్ కూటమి కార్యదర్శి స్పాక్ ప్రకటన

లండన్, జూన్ 12

అట్లాంటిక్ కూటమి వ్యవస్థకు విఘాతం కల్గించే జర్మనీ తాటస్థ్యానికి తాను బద్ధ వ్యతిరేకినని అట్లాంటిక్ కూటమి ప్రధాన కార్యదర్శి పాల్ హెన్రీ స్పాక్ నిన్న నిక్కడ బ్రిటిష్ పత్రికా సంఘ సాంవత్సరిక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

జర్మనీని తాటస్థ్యంలోకి నెట్టడమంటే, మొత్తం యూరప్ అంతటినీ తాటస్థ్యంలోకి నెట్టడమేనని, తద్వారా అమెరికా పశ్చిమ యూరోపు పునరుద్ధరించడమే కాగల దని స్పాక్ చెప్పారు.

పాశ్చాత్యుల మధ్య శిఖరాగ్ర సమావేశం ఎప్పుడు జరిగినాసరే, రెండు వైపుల యూలకు మాత్రం పచ్చరుదేశాలు సుతరామూ వ్యతిరేకమే చూపకూడదు (1) యూరప్‌నుండి అమెరికా సైన్యానికి ఉపసంహరణ చెప్పించే ప్రతిపాదన. (2) జర్మనీ తటస్థీకరణ

నిరాయుధీకరణ సమస్యపై జెనీవా చర్చలకు రష్యాసమ్మతి

భారతదేశం అధ్యక్షత వహిస్తే శిఖరాగ్రసమావేశానికి కృశ్చేవ్ సుముఖత

మాస్కో, జూన్ 12

నిరాయుధీకరణ సమస్యపై పశ్చిమదేశాలతో నిపుణులస్థాయిలో జెనీవాలో సంభాషణలు సాగించడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగానే వుందని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ కొంతమంది బ్రిటిష్ శాంతి ఉద్యమ నాయకులతో చెప్పినట్లు శాంతి ఉద్యమ ప్రతినిధివర్గ సభ్యులొకరు నేడు మాస్కోలో జరిగిన పత్రికాగోష్ఠిలో తెల్పారు.

నిరాయుధీకరణపై నిపుణుల చర్చలు త్వరలోనే ప్రారంభం కావలసని కృశ్చేవ్ అభిప్రాయం వెలిబుచ్చారని ఆ ప్రతినిధి చెప్పారు.

శిఖరాగ్ర సమావేశాన్ని గూర్చి మాట్లాడుతూ, పశ్చిమదేశాలతో సమ ఉజ్జీలుగానే సోవియట్ సభ్యత్వం కూడా వుండాలని సోవియట్ కోరుకుంటోందని కృశ్చేవ్ పేర్కొన్నారట. శిఖరాగ్ర చర్చలలో సమాన ప్రాతినిధ్య సూత్రానికి సోవియట్ స్వాగతం యిస్తుందని కృశ్చేవ్ పదే పదే చెప్పారు.

ఆ చర్చలలో తటస్థులైన భారతదేశం గాని, స్వీడన్ గాని లేదా రెండు దేశాలుగాని అధ్యక్ష స్థానాన్ని అలంకరించడానికి సోవియట్ యూనియన్ అంగీకరించ సిద్ధంగా వుందని శాంతి ఉద్యమ ప్రతినిధి వర్గానికి కృశ్చేవ్ తెల్పారని ఉద్యమ ప్రతినిధి చెప్పారు.

నిరాయుధీకరణపై నిపుణుల సంప్రదింపులు త్వరలోనే ప్రారంభమవుతాయన్న ఆశాభావాన్ని కృశ్చేవ్ వెలిబుచ్చడాన్నిబట్టి నిపుణుల సమావేశం విషయంలో ఆధిపత్యానికి పోటీ వ్రాసిన జాబితాకి సోవియట్ సమ్మతినిగూర్చి అశాభావాన్ని త్యజించినట్లే తెలుపుతోందని భావించబడుతుంది.

నిన్న క్లుప్తంగా జరిగిన శాంతి ఉద్యమ నాయకులతో కృశ్చేవ్ సుమారు పదిహేను నిమిషాలు మాట్లాడుతూ 20 నిమిషాలు పాటు చర్చలు జరిపారు.

దక్షిణ మండల భీమా ఉద్యోగుల మహాసభ

కోయంబత్తూరు, జూన్ 12

దక్షిణ మండల భీమా ఉద్యోగుల సమాఖ్య ద్వితీయ వార్షిక మహాసభ ఇక్కడ జూన్ 14 నుండి 16 వరకూ జరుగుతుందని కార్యదర్శి ప్రకటించారు.

మహాసభలో పార్లమెంటు సభ్యులు శ్రీ ఇ. వి. కె. సంత్, శ్రీమతి పార్వతి కృష్ణన్ గార్లు, ప్రముఖ న్యాయవాది శ్రీ మోహన్ కుమారమంగళం ప్రసంగిస్తారు.

దేశాభివృద్ధికి ఎక్కువ పనిగంటల అవసరం

అంతర్జాతీయ కార్మికసభలో భారత ప్రతినిధి వివరణ

జెనీవా, జూన్ 11

ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య పనిగంటల్ని ఎంతవరకు తగ్గించాలాఅని గాక, కార్మికులకు తీవ్రం, సక్రమటి వేతనాలు లభించడానికి జాతీయ సంపదను పెంపొందించడం ఎలాఅన్నదే సమస్యగా వుందని 42వ అంతర్జాతీయ కార్మిక సమావేశంలో మాట్లాడుతూ భారత ప్రతినిధి, కార్మిక శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పారు.

మహాసభ నియమించిన "పని గంటల" కమిటీలో మాట్లాడుతూ శ్రీ మిశ్రా పైవిధంగా చెప్పారు.

ఆయన యిలా అన్నారు: మా ప్రజలు పనిచేస్తున్న పరిస్థితుల్ని, పని గంటలకాలం గనుక తగ్గినట్లయితే, వారు కోరుకుంటున్న సౌకర్యాలు పొందగూడడం కష్టం.

భారతదేశ ఆర్థికాభివృద్ధి

సాధ్యమైనంత త్వరలో దేశాభివృద్ధిని సాధించడమే భారత దేశ శిక్షణ ప్రధానాశయమనుని, అంగుదేశ భారతప్రజలు కష్టించి పనిచేస్తే దేశాభివృద్ధి సాధించడం సులభమేనని శ్రీమిశ్రా అన్నారు. ప్రజలు ఉత్పాదకశక్తిని బాగా పెంపొందించారు. మరింత జాతీయ సంపదను సృష్టించారు అని ఆయన చెప్పారు.

పాక్ ప్రధాని లేఖకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, జూన్ 12

బియాస్, సట్లెజ్ నదీ జలాలలో పాకిస్తాన్ వాటాను వినియోగించుకోకుండా భారత ప్రభుత్వం అడ్డుతగులుతోందన్న పాక్ ఆరోపణ సరైనదికాదని ఇటీవల పాక్ ప్రధాన మంత్రి వ్రాసిన లేఖకు సమాధానంగా భారత ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ తిరిగి కలుగులోకి పోకుండా పట్టుకోయేముగు పాక్ ప్రధాని లేఖకు జవాబు సైవిధంగా తెలిపారు.

వాస్తవానికి ఉత్తర భారతదేశమంతా నీరు లేక అలముటించిపోతోందని" అటువంటప్పుడు పాకిస్తాన్‌కు కక్కువ నీరు అందడానికి కారణం మే 10 నుండి బియాస్ సట్లెజ్ నదులలో నీటిమట్టం తగ్గుముఖంలోవుండడమేనని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు

"ప్రజాక్షేమ ఉద్యమా"నికి ఫ్రెంచి పోజాడిస్టుల నిర్ణయం

పారిస్, (ప. ఫ్రాన్స్) జూన్ 12

ఇక్కడ జరిగిన ప్రత్యేక సమావేశంలో ఫ్రాన్స్‌లోని పోజాడిస్టు ఉద్యమకారులు జాతీయ శాసనసభలోని తమ పార్లమెంటరీ గ్రూపును రద్దుచేసి జాతీయ ప్రజాక్షేమ ఉద్యమా"న్ని లేదనిపెట్టడానికి సంకల్పించినట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ తీర్మానానికి, సమావేశానికి హాజరైన 84 మందిలో 83 మంది అనుకూలంగా ఓటు చేశారు. ఒకరు మాత్రం కాలేదు. ఈ సందర్భంలో పోజాడిస్టు పార్లమెంటరీ ప్రతినిధులకు కార్యాచరణ విషయంలో స్వేచ్ఛ యివ్వబడింది.

పోజాడిస్టుపార్టీ నిజంగానాశనాన్ని గూర్చి, "ప్రజాక్షేమ ఉద్యమా"న్ని వదిలేందుకు ఉద్యమ నాయకులు పిలుపు పోజాడిస్టు సభ్యులకు నిఖిలపడుతూ మరొక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఆమోదించబడిన తీర్మానం ప్రకారం పోజాడిస్టులు జాతీయ శాసనసభ ప్రవేశించిన తమ పార్లమెంటరీ గ్రూపును రద్దుచేసి జాతీయ ప్రజాక్షేమ ఉద్యమా"న్ని లేదనిపెట్టడానికి సంకల్పిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ తీర్మానానికి, సమావేశానికి హాజరైన 84 మందిలో 83 మంది అనుకూలంగా ఓటు చేశారు. ఒకరు మాత్రం కాలేదు. ఈ సందర్భంలో పోజాడిస్టు పార్లమెంటరీ ప్రతినిధులకు కార్యాచరణ విషయంలో స్వేచ్ఛ యివ్వబడింది.

పోజాడిస్టుపార్టీ నిజంగానాశనాన్ని గూర్చి, "ప్రజాక్షేమ ఉద్యమా"న్ని వదిలేందుకు ఉద్యమ నాయకులు పిలుపు పోజాడిస్టు సభ్యులకు నిఖిలపడుతూ మరొక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఆమోదించిన తీర్మానం ప్రకారం, పార్లమెంటు సభ్యులకు మధ్య తలెత్తిన వివాదాన్ని గూర్చి చర్చించేందుకు పోజాడిస్టు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

జనరల్ డిగోల్ అధికారంలోకి వచ్చేందుకై పోజాడిస్టులు చక్కగా ఓటు చేశారు. అయితే డిగోల్ సంపూర్ణాధికారాల విషయమై సభ్యులలో భేదాభిప్రాయాలు వచ్చాయి. డిగోల్, మంత్రి వర్గంలో పోజాడిస్టులను చేర్చుకోలేదు. కాబట్టి అందుకు క్షమతిరంగా కుట్ర జరుపుతున్నట్టు తెలుస్తోంది.

పోజాడిస్టులు చేసుకున్న నిర్ణయం గురించి ఆర్జీర్స్‌లోని "ప్రజాక్షేమ సంఘం" కార్యకలాపాలపై పుకార్లు వచ్చాయి. ఫ్రాన్స్‌లోఅన్ని రాజకీయ పక్షాలను నిషేధించకున్నారు. ఫ్రాన్స్ అంటే "ప్రజాక్షేమ సంఘాలు" స్థాపించబడ్డాయి. ఆర్జీర్స్‌లోని "ప్రజా సంఘం" నిర్మూలించి సంతి పాలకులకు విశ్రమించేము.

రేవుకార్మికులకోర్కెలపట్ల ప్రభుత్వ మంకుతనం

ఫలితంగా 16వ తేదీనుంచి సమ్మె తప్పదని కార్యవర్గ ప్రకటన

కలకత్తా, జూన్ 12

కార్మికుల న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వం చూపుతున్న వైఖరిలో ఏ మాత్రమూ మార్పు కనపడనందువల్ల, రేవు కార్మికులు జూన్ 16 నుండి సమ్మెచేయక తప్పడం లేదని రేవు కార్మికుల సమాఖ్య కార్యవర్గం సమావేశమై తీర్మానించింది.

కార్యవర్గంవారు రెండురోజులుగా ఇక్కడ సమావేశమయి పరిస్థితులను సమీక్షించి పై తీర్మానం చేశారు. కార్మిక నాయకులూ ప్రభుత్వ అధికారులూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల నన్నిటినీ పరిశీలించితే ప్రభుత్వం కార్మికుల కోర్కెలను మాత్రప్రాయంగానైనా అంగీకరించడానికి నిరాకరించిందనేది స్పష్టమవుతున్నదనీ, ప్రభుత్వం యొక్క మంకుపట్టు కారణంగా, కార్మిక సమాఖ్య నిర్ణయం అమలుజరుపక తప్పదని కార్యవర్గంవారు తమ తీర్మానంలో వివరించారు. ఈ సమ్మె వల్ల ఏర్పడే పరిణామాలకు పోర్టు ట్రస్టూ, ప్రభుత్వమూ, బాధ్యత వహించవలసి వుంటుందని కార్యవర్గం హెచ్చరించింది. సోదర కార్మిక సంఘాలూ, కార్మికవర్గమూ, ప్రజాసీకమూ సమ్మెకు బలపరచవలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

పాకీవారూ, మంచినీరు సరఫరా చేసే కార్మికులు, ఇతర అత్యవసరమయిన పనులు నిర్వహించే కార్మికులు మాత్రం స్వచ్ఛందంగా తమ బాధ్యతలను స్వేచ్ఛగా నెరవేరుస్తారని కోరారు.

ఐ. యన్. టి. యు. సి. విజ్ఞప్తి

గత 10 రోజులుగా వారు ఎక్కడా నాయకులు రేవు కార్మికుల సమ్మెకు బలపరుస్తూ సభలూ సమావేశాలు నిర్వహించారు. బెంగాల్ రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు, శ్రీ ఎ. ముఖర్జీ, సయాన్ బోసు సమ్మెను గురించి పేర్కొంటూ పత్రికా ప్రకటన చేశారు. వెంటనే కార్మికులతో సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, కార్మికుల అవసరాలు కిష్టమిస్తూలు ప్రభుత్వము గమనించి ముందుగానే తగు జాగ్రత్త వహించి వుంటే ప్రస్తుత పరిస్థితులు ఏర్పడివుండేవి కావని, వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రేవు కార్మికుల నాయకుని ప్రకటన

చౌధురీ కమిటీ సిఫారసుల ప్రకారం రేవు కార్మికులకు జీతాలు చెల్లించడంలో ఆర్థిక స్తోమత రేవు అధికారులకు కలదని ఆయన భారత కార్మిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. హెచ్. కాలే నేడు కిడ్డర్‌పూర్‌లో జరిగిన రేవు కార్మికుల సభలో ప్రసంగిస్తూ పేర్కొనారు.

గత ముప్పయి సంవత్సరాలలోను రేవు మంకాలు పెంచటం జరగలేదనీ, వాళ్ళు పేర్కొనలేదనీ రాబట్టి కలసిన మొత్తాన్ని ప్రభుత్వం రాబట్టటంలేదనీ, అందువల్లనే రేవుల రాబడి పెరగకపోవడంలేదనీ ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం రేవుసుంకం పై 33 శాతం సర్చార్జీ మాత్రమే విధిస్తున్నారనీ, ఈ శాతాన్ని 200 కు పెంచితే సుమారు 5 కోట్ల రూపాయల అదనపు ఆదాయం వస్తుందనీ ఆయన వివరించారు. అప్పుడు రేవుల అభివృద్ధికి ప్రభుత్వం విదేశ సహాయం కోసం అర్రులు చాచవలసిన అగత్యం తప్పిపోతుందన్నారు.

గత కొలది సంవత్సరాలుగా కలకత్తా, బొంబాయి రేవుల ఆదాయాలలో మిగులు తేలినప్పటికీ, రేవు కార్మికుల జీతాలను ప్రభుత్వం పెంచలేదు. రేవు కార్మికులకు న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వం చూపుతున్న వైఖరి ఆందోళనకరమైనదనీ, ప్రభుత్వం ఏమీ ధోరణి చెప్పకూడదని ఆయన అన్నారు.

చౌధురీ కమిటీ సిఫారసులను పరిశీలించేందుకు తగిన కాలం యివ్వలేదంటూ ప్రభుత్వం చేస్తున్న వాదన నిజంకాదని ఆయన ఖండించారు. రేవు కార్మికుల కోర్కెల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేసే ఎత్తుడలు అవలంబిస్తున్నదని శ్రీ కాలే విమర్శించారు.

(మిగతా 4 వ పేజీ)

బొంబాయి కళాసీల సమ్మె విరమణ

యజమానులకార్మికులమధ్య ఒడంబడిక కుదిరిన ఫలితం

బొంబాయి, జూన్ 12

బొంబాయి రేవులో గత 8 రోజులుగా సమ్మెచేస్తున్న కళాసీలు నేడు సమ్మె విరమించారు. యజమానులకు కార్మికులకు మధ్య తాత్కాలికంగా ఒడంబడిక కుదిరింది. ఒప్పందం కుదరని అంశాలపై రేవు యజమానులు సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించారు. అన్నిటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేవైనా ఉన్నట్టయితే వాటిని మధ్యవర్తి తీర్పుకు ఒప్పచెప్పాలని నిర్ణయించారు.

కార్మికులు పనిలో ప్రవేశించడం వల్ల రేవులో పేచివున్న ఓడల నుండి సరకులు దించడం ప్రారంభమైంది. ఈ పనులలో ప్రభుత్వం కొనసాగించిన ధాన్యమూ, న్యూస్ ప్రింటు మొదలగునవి కూడా ఉన్నాయి.

కార్మికుల తరఫున సంప్రతింపుల్లో పాల్గొన్న శ్రీకులకర్ణి పత్రికలవారితో ప్రసంగిస్తూ ఇలా అన్నారు: ఈ సమ్మె సందర్భంలో రేవు కార్మికులు ప్రదర్శించిన "గాంభీర్యాన్ని" ప్రభుత్వం మనించి రేవు కార్మికుల సహకార్యవారి కనీస కోర్కెలను తన్నిస్తుందని ఆశిస్తున్నాను." కార్మికులకర్లి ఈ సమ్మెకు అర్థవైఖరిగ్ కార్యకర్తి.

త్రివేండ్రం "సీతారామ పరుర సహాయ సమితి" సత్యాగ్రహులు 25 మందిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 13

నేడు మూడుగంటలకు ఇక్కడ ఉష్ణోగ్రత 114 డిగ్రీలు వుంది

ఓవర్‌సీర్‌కోర్సు

యస్. యస్. యల్. సి. విద్యార్థులు (ప్యాసయినా లేకపోయినా మార్కులతో లేదాతో ఉన్నవారు) యీ కోర్సు రెగ్యులర్‌గాను, పోస్టల్‌గాను కూడ చదువవచ్చును. కాంపోజిట్ లెక్కలు అవసరములేదు. 1959 ఏప్రిల్‌లో జరుగు ఆంధ్ర, మద్రాస్ ప్రభుత్వాల సివిల్ ఇంజనీరింగ్ పరీక్షలకు రిజిస్టరు యివ్వబడును గవర్నమెంట్ ఉద్యోగము గ్యారంటీ; హాస్టల్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ ట్రేనింగ్ అవకాశము కలదు. హాస్టలు కలదు. ప్రోస్పెక్టస్, అప్లికేషన్ ఫారములకు రు. 1/- M. O. ద్వారా Principal, Madras College of Engineering, 97 Swaminaikan St. Chintadripet, Madras—2 కు పంపవలెను. యం.ఓ. కూపన్‌లోమీ పేరు, చిరునామా విడివిడిగా స్పష్టముగా వ్రాయవలెను.

సి. జి. బిందు మాధవరావు, ఎ. యస్. సి., బి. ఇ. ఎ. యం. యి. ఇ., (ఇండియా), ప్రిన్సిపాల్

కాలేజి 23-6-58 న ప్రారంభము

సింహళంలో మామూలు పరిస్థితులు

కొలంబో, జూన్ 12

సింహళంలో ఇటీవల భాషా వివాదంవల్ల ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితులు చక్కబడ్డంతో, ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలల్లోను, రైల్వే, బస్ సర్వీసులలోను పని పాటలు మామూలుగా కొనసాగుతున్నాయని అధికార వార్తలు పేర్కొన్నారు.

అనేక ప్రభుత్వ కార్యాలయాలలో పనిలో ప్రవేశించవలసిన సమయం 10 శాతం మాత్రమేనని అధికారుల ప్రకటనలో వుంది.

భయభ్రాంతులైన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగు యింటి నుండి పనికు రానపోయినప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని ప్రభుత్వం ప్రత్యేకంగా చెప్పింది.

"గాజా"లో కాల్పులు

కైరో, జూన్ 12

గాజా ప్రాంతంలో ఇజ్రాయిలీ సైనికులు కాల్పులు జరిపారని ఈజిప్టు సైనికాధికారి ఒకరు ఆరోపించారు.

ఈ కాల్పులు ఈజిప్టు సరిహద్దుకు 3 మైళ్ళ దూరంలో జరిగాయని ఆయన తెలిపారు.

విళంబినామ సంవత్సర
కాంగ్రెసూన జ్యేష్ఠమాసం
బహుళ ద్వాదశి ఉ॥ 9-38
భరణి సా॥ 4-29

విశాలాంధ్ర

శనివారం 14-6-58
శకమాన జ్యేష్ఠం 24-1880

రేవుకార్మికుల సమ్మె

భారత రేవుకార్మికుల సమ్మె జూన్ 16 వ తేదీ నుండి సమ్మెచేయాలనే నిర్ణయాన్ని పునరుద్ఘాటించింది. మంత్రులు, ప్రభుత్వాధికారులూ సమ్మెనలను కలిగించిన చిక్కుల్ని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నామని ప్రకటిస్తున్నారు. బొంబాయి, మద్రాసు రేవుల్లో అత్యవసర పరిస్థితు లేర్పడబట్టు ప్రకటించమని అధికారులకు ప్రభుత్వం తాఖీదులు పంపింది. ప్రతి సమ్మె విషయంలోనూ ప్రకటించినట్లు యీ సమ్మెనుగూడా అక్రమ సమ్మెగా ప్రకటించేందుకు వాదనలు బయలుదేరాయి.

ఈ సమ్మె జరిగితే దేశంలోని ఓడరేవులన్నింటా ఎగుమతి దిగుమతులు బందవుతాయి. లక్షమంది కార్మికులకు సమ్మె వర్తిస్తుంది. సరుకు దిగుమతి ఎగుమతులకు సరిపోయినట్లు మన ఓడరేవులు యిప్పుడే తూగలేక పోతున్నాయి. ఈ సమ్మెతో మరింత నష్టం దేశానికి వస్తుంది ఇప్పటికి నాలుగురోజులుగా బొంబాయి రేవులో కొన్ని హక్కులకోసం పాక్షిక సమ్మె జరిగింది. దాదాపు 50 ఓడలు పనిలేకుండా లంగరు వేసుకొని నిలిచిపోయాయి. రేవు లన్నింటా సమ్మె జరిగితే ఇంతకు ఎన్నో రెట్ల నష్టం కలగక మానదు.

కాని యీ సమ్మెకు బాధ్యులు కార్మికులనేందుకు అవకాశంలేదు. తాము న్యాయమనుకున్న కోర్కెల్ని వారు దీర్ఘకాలంగా ప్రభుత్వంముందు పెడుతూవచ్చారు. 1956 లో వారికోర్కెల్ని పరిశీలించేందుకు ప్రభుత్వం చౌదరి కమిషన్ నొకదాన్ని నియమించింది. ఆ కమిషన్ పరిస్థితుల్ని పరిశోధించి కొన్ని సిఫార్సులతో గూడిన నివేదికను దాదాపు 8 మాసాల నాడు ప్రభుత్వానికి అందించింది. ఆ సిఫార్సులను వెంటనే అమలు జరపమని రేవు కార్మికులు కోరుతున్నారు. ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నది ప్రభుత్వం. కార్మికులు నెల రోజులకుముందే సమ్మె నోటీసు యిచ్చారు. తాను నియమించిన కమిషన్ నివేదికను పరిశీలించడానికి ప్రభుత్వానికి 8 మాసాలు చాలలేదన్నా, సమ్మెనోటీసు యిచ్చి నెల రోజులు గడిచినా కార్మిక ప్రతినిధులతో ప్రభుత్వం సంప్రదింపులు జరిపి రాజీపడలేక పోయిందన్నా సమర్థనీయం గాదు. జులై 15 వరకు యింకా కాలవ్యవధి కావాలని ప్రభుత్వం కోరుతోంది.

కార్మికులు నానాటి పెరుగుతున్న ధరలకు తమ జీవితాల నొడ్డవలసి వస్తున్నది. 56 నుండి నేటి వరకు న్యాయంజరుగుతుందని ఎదురుచూసిచూసి విసిగి వేసారి పోయిన కార్మికులు యిప్పుడైనా ఇదమిత్థమైన హామీ యివ్వకుండా ఇంకో నెలచూడండనడం ఏమి సబబు? ఏ ఆధారంపై తమకు యీ నెలరోజుల్లోనైనా న్యాయం జరుగుతుందని కార్మికులు నమ్మక ముంచగలరు?

"నాకుసమ్మెలు సంగతిబాగా తెలుసు. జీవితమంతాఅనుభవమే. నేనే కొన్నింట్లో పాల్గొన్నాను. ఆందోళనని సమ్మెదాకా నేనే నాకు నేను అనుకుంటాను సమ్మె జరిగేలోపు దాన్ని నివారించడానికి నా శక్తినంతా ధారబోస్తాను" అని రవాణాశాఖా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ యింతకుముందు చెప్పారు. తీరా చూస్తే యీ ప్రయత్నాలు సమ్మెను ఎలా విచ్ఛిన్నం చేయాలనేగాని, కార్మికులను ఎలా సంతృప్తి పరచాలన్నట్లు కానున్నది. ఇప్పటికైనా ప్రభుత్వంగాని, మంత్రులుగాని ఈ వైఖరిని మార్చుకొనకపోతే సమస్యలుపరిష్కారమూ కావు. దేశానికి నష్టమూ తప్పదు.

ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలు

సర్కారుజిల్లాల పట్టభద్రులకు విజ్ఞప్తి

ఒంగోలు, జూన్ 12

శ్రీ కరవది వెంకటేశ్వర్లు యం. ఎ; యల్ యల్. బి. అడ్వొకేటు, హైకోర్టు, హైదరాబాదు ఇలా వ్రాస్తున్నారు:

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలలో సర్కారుజిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి నేను అభ్యర్థిగా పోటీ చేయదలచాను.

విద్యార్థి వ్యవహారాలలో పనిచేస్తూ బ్రిటిషు పాలనలో రెండుసార్లు అరెస్టయి డిటెన్యూగా ఆరునెలలు జైలు జీవితం అనుభవించాను. పిమ్మట న్యాయశాస్త్రంలో పట్టాపొంది ప్రస్తుతం న్యాయవాద వృత్తి కొనసాగిస్తూ అభ్యుదయకరమైన ప్రజావ్యవహారాలకు నా శక్తికొలది తోడ్పడుతున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తించుచున్నది. ఇట్టి పరిస్థితిలో కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలకు ఎదుర్కొనుటకు గట్టి ప్రతిపక్షం అవసరమని నేను దృఢంగా నమ్ముతున్నాను. కౌన్సిల్‌కు ఎన్నికైన మొదట ప్రతిపక్షంలో వుంటూ ప్రతిపక్ష విధ్యుక్తధర్మం చేయుటకు, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు శాయశక్తులా కృషి చేయుదునని విన్నవించుచున్నాను.

పట్టభద్రులను ముఖ్యంగా ఎదుర్కొనేది నిరుద్యోగ సమస్య ఉన్నతోద్యోగాలు ఏ కొద్దిమందికి మాత్రమో లభ్యమౌతున్నాయి ఇతరులకు పట్టభద్రులకు లభ్యమౌతున్న స్థానాలు తరగతి గుమాస్తా వుద్యోగాలు కూడా రామస్వామి మొదలియార్ కమిటీ సూచనల ననుసరించి రద్దుకాబోతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ అధికేతలు జీతపు పునర్నిర్మాణానికి తగినంతమంది నిపుణులు లేరని ఘోషించుచుండగా, మరోవైపు అట్టిరారు నిరుద్యోగముతో బాధపడుచున్నారు. ఇట్టి అతిముఖ్యమైన సమస్యలయెడ దేశనాయకులు శ్రద్ధ చూపకుండుట కడు శోచనీయము

ఇంకా వుద్యోగములో వున్నవారి సంగతి కూడా ఏ మాత్రము పెరుగుగా లేదు. దాదాపు అన్ని రాష్ట్రములలో యస్. జి. వో. ల జీతములు పెంచబడ్డాయి. జీతాలు చాల తక్కువగా యున్న మన రాష్ట్రములో ఎన్నో సంవత్సరాల నుండి ఎస్. జి. వో. లు, ప్రజాసంస్థలు, ప్రతిపక్షం చేయుచున్న ఆందోళనమూలముగా రాష్ట్ర ప్రభుత్వము ఒక కమిటీని నియమించినది. అందు ఎస్. జి. వో. ప్రతినిధులను తీసికొనకపోవుట శోచనీయము. అంతేగాక, ఒక హైకోర్టుజడ్జి లేదా ఒక వ్యక్తిని నియమించి విశాలప్రాతిపదికన యిప్పటికైనా ఇదమిత్థమైన హామీ యివ్వకుండా ఇంకో నెలచూడండనడం ఏమి సబబు? ఏ ఆధారంపై తమకు యీ నెలరోజుల్లోనైనా న్యాయం జరుగుతుందని కార్మికులు నమ్మక ముంచగలరు?

"నాకుసమ్మెలు సంగతిబాగా తెలుసు. జీవితమంతాఅనుభవమే. నేనే కొన్నింట్లో పాల్గొన్నాను. ఆందోళనని సమ్మెదాకా నేనే నాకు నేను అనుకుంటాను సమ్మె జరిగేలోపు దాన్ని నివారించడానికి నా శక్తినంతా ధారబోస్తాను" అని రవాణాశాఖా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ యింతకుముందు చెప్పారు. తీరా చూస్తే యీ ప్రయత్నాలు సమ్మెను ఎలా విచ్ఛిన్నం చేయాలనేగాని, కార్మికులను ఎలా సంతృప్తి పరచాలన్నట్లు కానున్నది. ఇప్పటికైనా ప్రభుత్వంగాని, మంత్రులుగాని ఈ వైఖరిని మార్చుకొనకపోతే సమస్యలుపరిష్కారమూ కావు. దేశానికి నష్టమూ తప్పదు.

శ్రీ కరవది వెంకటేశ్వర్లు

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం

నర్సరావుపేట, జూన్ 11

నర్సరావుపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం 8 వ తేదీన తాలూకాకేంద్రంలో శ్రీ కరణం రంగారావుగారి అధ్యక్షతన జరిగింది. శాస్త్రి కమిటీ కార్యదర్శి శ్రీ చంద్రశేశ్వరరావుగారు ఆ మృతనర్సాపూర్ కాంగ్రెసు తీర్మానాలను వివరించారు.

అనంతరం తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లుగారు గత 4, 5 నెలలుగా తాలూకాలో పార్టీ జరిపిన కార్యకలాపాలను సమీక్షించారు. పార్టీ నిధికింద తాలూకాలో రు. 18 వేలు వాగ్దానాలు వచ్చాయనీ, రు. 10 వేలు వసూలు చేయుగలిగామనీ, మిగిలిన వాగ్దానాలనుగూడా వసూలు చేసుకొంటే అప్పులనుండి బయటపడగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ యావస్తూ కదిలినప్పుడే జయప్రదం చేయగలమని, అందుకుగ్రామ యూనిట్లన్నీ పూనుకోవాలని కోరారు.

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ

నర్సరావుపేట తాలూకా కమ్మవారిపాలెం కేంద్రంలో

నర్సరావుపేట, జూన్ 10

నర్సరావుపేట తాలూకా కమ్మవారిపాలెంలో నిన్న బహిరంగసభ జరిగింది తాలూకాకమిటీ కార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు. వేయిమంది ప్రజలు వచ్చారు. రాష్ట్రకమిటీ కార్యదర్శి శ్రీ చంద్రశేశ్వరరావు తాలూకాపార్టీ నాయకులు శ్రీ పెరవలి శ్రీరాములుగార్లు ఉపన్యసించారు.

సభకు ముందు వారంరోజులుగా కమ్మవారిపాలెంలోనూ, చుట్టూగ్రామాలలోనుపార్టీ నిధివసూళ్లు కార్యక్రమం సాగించారు. బహిరంగసభనాటికి రు 1500 వాగ్దానం రు 600 లు వసూలు జరిగింది.

వివరాలు: కమ్మవారిపాలెంలో వాగ్దానం రు 997 (వసూలు రు 460) కారూరు రు 410 (రు 138) గంగవరం రు 86 (రు 16)

శ్రీ రాజేశ్వరరావుగారు సభలో మాట్లాడుతూ రైతులు, కూలీలు గూడా కష్టజీవులే నన్నారు. ఒకరి సమస్యలను ఒకరు అర్థంచేసుకొంటూ సహకరించుకోవాలన్నారు. కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వ పరిపాలనకు, ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు పరిపాలనకు గల తేడాను వివరించారు.

తాలూకా కమిటీ సభ్యులు శ్రీ కిలారు రామారావుగారు పార్టీనిధి వసూళ్లు వివరాలను తెలుపుతూ, విరాళాలిచ్చిన వారందరికీ ధన్యవాదాలర్పించారు. తర్వాత చిలకలూరిపేట వారిచే 'పట్టజీవి' బుర్రకథ చెప్పబడింది.

నర్సరావుపేట వ్యవసాయ కూలీ కార్యకర్తల సభ

చిలకలూరిపేట, జూన్ 11

నర్సరావుపేట తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యకర్తల సమావేశం యిటీవల చిలకలూరిపేటలో శ్రీ భమరాజుపల్లి దానియేలు గారి అధ్యక్షతన జరిగింది.

జిల్లా వ్యవసాయ, కూలీ సంఘ నాయకులు శ్రీ కిసుకుర్తి మూలకొండయ్యగారు జిల్లావ్యాపితంగా వ్యవసాయ కూలీఉద్యమాన్ని సమీక్షించి సంఘ కార్యక్రమాన్ని పటిష్టవంతం చేయాలని కోరారు. శ్రీ పెరవలి శ్రీరాములు, శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లుగార్లు గూడా సందేశాలు యిచ్చారు.

సమావేశంలో తొలుత యడ్లపల్లి పెద్దన్న మృతికి సంతాపం తెలియజేశారు. వ్యవసాయ కూలీలకు గుర్తింపునివ్వడం జిల్లావ్యాపితంగా పనిచేసే కూలీలకు చట్టాన్ని చేయాలని, రు 3600 లు నికర రాదాయంగల భూమి కుటుంబానికి గరిష్టపరిమితిగా భూసంస్కరణల చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆదివారం తాలూకాలో వ్యవసాయకూలీల సంఘాన్ని పటిష్టవంతం చేసుకొంటూ ఆందోళన సాగించాలని తీర్మానించారు.

శ్రీ బత్తుల ముసలయ్య కార్యదర్శిగా, శ్రీ జంగాలూరి అధ్యక్షులుగా 9 మందితో తాలూకా సమైక్యతా కమిటీని ఎన్నుకొన్నారు.

భారత ప్రభుత్వానికి అమెరికా బ్యాంకు అప్పు: వడ్డీ రేటు 5½ శాతం

న్యూఢిల్లీ, జూన్ 12

భారతదేశ అభివృద్ధి పథకాలకై అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు భారత ప్రభుత్వానికి ఇచ్చిన 15 కోట్ల డాలరుల రుణానికి సంబంధించిన ఒడంబడికపత్రంపై భారత ప్రభుత్వ ప్రతినిధి నేడు వాషింగ్‌టన్‌లో సంతకం చేశారు. ఈ రుణం ఎలా వినియోగించాలనే వివరాలు ఈ ఒడంబడికలో ఉన్నాయి.

ఈ రుణం, అమెరికా ఈసంవత్సరం భారతదేశానికి అప్పు ఇస్తామన్న 22½ కోట్లలో భాగమే.

మిగతా 7½ కోట్లు "అమెరికా ప్రత్యేక అభివృద్ధి రుణనిధి" నుండి అమెరికా ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఈ అప్పుకు సంవత్సరానికి నూటికి 5½ వంతుల వడ్డీ చెల్లించాలి. అసలు 1964 జనవరి 15 నుండి కంతులవారీగా చెల్లించాలి.

అప్పు తీసుకున్నది భారత ప్రభుత్వమే అయినా, ఈ డబ్బు ప్రభుత్వ రంగంలోని అవసరాలకేగాక, ప్రైవేటు రంగంలో అవసరమయిన సరకులు కొనడానికికూడా వినియోగిస్తారు. ఈ డబ్బుతో అమెరికాలోని యంత్రాలు కొంటారు.

ఏయే అభివృద్ధి పథకాలకై ఈ అప్పును వినియోగించేది ప్రభుత్వం ప్రకటించింది. ఆ పథకాలివి:

నీటిపారుదల; బందరుఖూములను సాగులోనికి తేవటం; విద్యుచ్ఛక్తి, రవాణా; గనుల త్రవ్వకం; జవుళి, రసాయనికాది పరిశ్రమలు; భారీ యంత్రాలు; విద్యుచ్ఛక్తి యంత్రాలు యంత్రపరికరాలు.

ఇందులో మార్పులకవసరమైతే ఉభయపక్షాలూ చర్చించుకొని ఆ మార్పులను చేయవచ్చు.

ఆయా కంపెనీలకు డాలర్లలో డబ్బు చెల్లించడానికి వీలుగా ఈ అప్పు భారతప్రభుత్వం తీసుకుని ఉన్నటుంది. సరకులు కొనడంమాత్రం మామూలు పద్ధతిలోనే జరుగుతుంది ఈ సరకులు అమెరికా నౌకల్లోనే రవాణా చేస్తారు.

ఈ అప్పును వినియోగించుకొని అమెరికానుండి సరకులు దిగుమతి చేసుకోవాలనే పరిశ్రమల యజమానులు లైసెన్సులకై దరఖాస్తులు పెట్టుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించింది.

ఒడంబడిక పత్రంపై భారత ప్రభుత్వం తరఫున వాణిజ్యవ్యాపార ప్రతినిధి శ్రీ మోచ. దయాల్, ఎకుమతి - దిగుమతుల బ్యాంకు తరఫున సామ్యుయల్ సి. లీగ్ (బ్యాంకు అధ్యక్షులు) సంతకం చేశారు.

మిగతా 7½ కోట్లడాలర్ల అప్పును వినియోగించుకొనే విషయమై భారత ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించింది. ఈ డబ్బు బస్సులు, ట్రక్కులు తయారుచేసే యంత్రభాగాలు, జ్యాటలు, సిమెంటు పరిశ్రమలకు అవసరమయిన యంత్రాలు కొనడానికి ఉపయోగిస్తారు.

శ్రీ కాల్ ప్రకటన

కలకత్తా, జూన్ 12

రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. బి. కాల్ నేడిక్కడ సభలో ప్రసంగిస్తూ రేవు ట్రస్టుకు చౌదరీ కమిటీ సూచనల ప్రకారం కార్మికులకు జీతభత్యాలు చెల్లించగల ఆర్థిక స్తోమత వున్నదని ఉద్ఘాటించారు.

మృదులాసరభాయి ఇల్లు సోదా

న్యూఢిల్లీ, జూన్ 12

నేడు ఢిల్లీ పోలీసులు కుమారి మృదులా సరభాయి ఇల్లు సోదా చేశారు.

జమ్మూ - కాశ్మీర్ ప్రభుత్వము ఉత్తర్వులపై ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు సర్చి వారంటు జారీచేశారు.

ముడి ఫిల్ము ఫ్యాక్టరీ ఆవశ్యకత

డాక్టర్ కేస్కర్ ప్రకటన

బెంగుళూరు, జూన్ 12

భారతదేశంలో ముడిఫిల్మును ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ స్థాపనకు పథకాలన్నీ జాగ్రత్తగా పూర్తయినట్లే నని స్వదేశానికి మన దేశంలో ముడిఫిల్ము ఫ్యాక్టరీ నెలకొల్పబడ్డుందని కేంద్ర కేడియో సమాచారశాఖామంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేటి పాయంత్రం యిక్కడ చెప్పారు.

మైసూర్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ వారేర్పాటు చేసిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కేస్కర్ పైవిధంగా చెప్పారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ముడిఫిల్ము దిగుమతులలో కోత తప్పనిసరి అని ఆయన చెప్పారు. మనదేశం ముడిఫిల్ము ఉత్పత్తి చేసుకోవడమే ప్రారంభిస్తే, ఇప్పటి మూడిరిగా ముడిఫిల్ముకోసం విదేశాలపై ఆధారపడనక్కరలేదు. తద్వారా విదేశీమారకం కనుక మిగిలిపోతుందని కేస్కర్ తెలియజేశారు.

దేశంలో ఫోటోగ్రఫీని బాగా అభివృద్ధిచేసేందుకు భారతప్రభుత్వం సహాయం చేయప్రయత్నిస్తుందని భారత ఫోటోగ్రఫీ సమాఖ్యవారికి శ్రీ. కేస్కర్ హామీ నిచ్చారు.

భారత దేశానికి అమెరికా ఆహారపదార్థాల సరఫరా

జూన్ అఖరులో ఉభయ ప్రభుత్వాల మధ్య మరొక ఒప్పందం సంభవం

న్యూఢిల్లీ, జూన్ 12

భారత దేశానికి మరొక 7 లక్షల టన్నుల ఆహార పదార్థాలను సరఫరా చేయటానికి అమెరికా తనసంసిద్ధతను ప్రకటించింది.

దీనికి సంబంధించిన ఒప్పందం భారత, అమెరికా ప్రభుత్వాలమధ్య ఈ నెలఖరు లోగానే జరగవచ్చునని భావించబడుతోంది.

అమెరికాలో విడుదలకాక మిగిలిపోయిన ఆహార పదార్థాలను భారత దేశానికి సరఫరా చేస్తున్నారు. జూన్ నెలఖరున జరిగే ఒప్పందం కాక, ఇలాంటి ఒప్పందమే మరొకటి భారత, అమెరికా ప్రభుత్వాల మధ్య ఆగస్టులో జరగవచ్చునని కూడా అంచనాబడుతున్నది.

అమెరికానుంచి కొనుగోలు చేసుకొనే ఆహార పదార్థాలకు అవసరమైన డబ్బును అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పుగా యిస్తుంది.

ఫ్రాన్స్‌లో 5 వ రిపబ్లిక్ నిర్మాణం

పారిస్, జూన్ 11

ఫ్రాన్స్‌లో 5 వ రిపబ్లిక్ నిర్మాణానికి ఒక ఉద్యమాన్ని లేవదీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీరక్షణ మంత్రి, మాజీ లిబ్రల్, సోషల్ రిపబ్లికన్ పార్టీ నాయకుడైన జాక్వస్‌షాబన్ డెల్మాస్ నేడు ప్రకటించారు.

ఒకానొకప్పుడు సోషల్ రిపబ్లికన్ పక్ష జనరల్ డిగోల్‌కి వారసులుగా వుండేవారు. అప్పట్లో ఫ్రెంచి జాతీయ శాసనసభలో వీరిదే పెద్ద మెజారిటీ. కానీ ఇప్పుడు వీరికి శాసన సభలో 20 సీట్లుమాత్రమే వున్నాయి.

నూతన రాజ్యాంగంపై డిగోల్ మంత్రిమండలి చర్చలు

అల్జీరియా ఫ్రాన్స్‌లో విలీనం కావాలని సోస్టెల్లీ పట్టుపట్టవచ్చునట

పారిస్, జూన్ 13

ఫ్రాన్స్‌కు నూతన రాజ్యాంగ చట్టాన్ని రూపొందించే విషయమై చర్చించేందుకుగాను ప్రధాని డిగోల్ ఆయన కన్నిహితంగా వుండే మంత్రులు నేటి ఉదయం సమావేశమైనారు.

నూతన రాజ్యాంగ చట్టంపై వచ్చే అక్టోబర్ నెలలో జనవాక్య సేకరణ ప్రారంభమవుతుందన్న సంగతి పాఠకులకు విదితమే.

తానుముందు చేయబోయే ప్రతిపాదనల్ని గూర్చి వివరాలేమీ తెలుపకుండానే, జనవాక్య సేకరణద్వారా ఫ్రాన్స్ రాజ్యాంగాన్ని మార్చడానికి జనరల్ డిగోల్ పార్లమెంటు నుంచి అధికారాల్ని సంపాదించి వున్నాడు.

డిగోల్ గతంలో చేసిన ప్రకటనలనూయిటీలు సంభావనచూస్తే దేశంలోని రాజకీయ సంక్షోభాన్ని తట్టుకోడానికి రిపబ్లిక్ అధ్యక్షుడికు మరికొన్ని అధికారాల్ని దఖలు పర్చడానికి, డిగోల్ సూచించబోయే ప్రతిపాదనలు దారితీస్తాయని కార్మిక, రాజకీయ నాయకులుఅభిప్రాయపడుతున్నారు. అలాగే పార్లమెంటు ఎగువసభ అధికారాల్ని కూడా తెంచడానికి డిగోల్ ప్రకటనలు దారితీయవచ్చునని భావిస్తున్నారు.

స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాలకోసం పోరాటం సాగుతున్న ఫ్రెంచి విదేశస్థావరాలతో ఫ్రాన్స్ సంబంధాలలోనవచ్చేమార్పువిషయమై కూడా యిక్కడ ఎక్కువఆసక్తి చూపబడుతోంది.

ఇటీవల అల్జీర్స్ పరిణామాల్లో ప్రముఖపాత్ర వహించిన సోస్టెల్లీ డిగోల్‌ని కలుసుకున్నప్పుడు విదేశస్థావరాలతో ఫ్రాన్స్ సంబంధాల్ని గూర్చిన సమస్య ప్రధానసమస్యగా తలెత్తుతుందని భావించబడుతూంది.

డిగోల్ ఉత్తర్వు ననుసరించి సోస్టెల్లీ గతరాత్రి అల్జీర్స్ నుండి పారిస్ చేరుకున్నారు త్వరలోనే పీరర్వరుధ్య సంభాషణలు ప్రారంభమవుతాయని అనుకుంటున్నారు.

అల్జీర్స్ నాయకులపై సోస్టెల్లీ నివేదిక

అల్జీర్స్‌లోని రాజకీయ నాయకుల దృక్పథాల్ని గూర్చి సోస్టెల్లీ డిగోల్‌కి నివేదిస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నాయకుల్లో కొంతమంది డిగోల్ పరిపాలనపట్ల అసంతృప్తి చెందారట. ఫ్రాన్స్‌లో అల్జీరియా అంతర్భాగంగా రూపొందాల్సిందేనని సోస్టెల్లీ కూడా పట్టుబట్టి వచ్చునని తెలుస్తుంది.

ఫ్రాన్స్‌లో పోజాడిస్టు ఉద్యమం

ఇదే సమయంలో అల్జీర్స్‌లోని "ప్రజాక్షేమసంఘం"లోని అతివాదులవారని ఫ్రాన్స్‌లోని పోజాడిస్టు ఉద్యమం బాగా బలపడుతోందని తెలుస్తుంది. ఈ పోజాడిస్టు పార్టీ - గత రాత్రి తమ పార్లమెంటరీ పార్టీని రద్దు చేసింది. జాతీయ 'ప్రజాక్షేమ ఉద్యమ' నిర్వహణలో పాల్గొన వల్సిందిగా పియరీ పోజాడీని ఆజ్ఞాపించింది. వారిలో అధికసంఖ్యాకులు ఒక కొత్త గ్రూపుగా తయారై జనరల్ డిగోల్‌ని బలపర్చవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రామస్వామి నాయకర్ విడుదల

మద్రాసు, జూన్ 12

ద్రవిడకజగం నాయకుడు శ్రీ రామస్వామి నాయకర్ 6 నెలలశిక్ష అనుభవించి నేడు జైలునుండి విడుదల అయ్యాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జూన్ 11

1958 మే - జూన్‌లలో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి డిగ్రీ పరీక్షల్లో యీ క్రింది నెంబర్లవారు ఉత్తీర్ణులయ్యారు.

ఫైనల్ బి. ఎస్. సి. (అగ్రి) డిగ్రీ ఫలితాలు

ఫస్ట్‌క్లాస్: 22 27

సెకండ్‌క్లాస్: 2 8 10 12 21 23 24 25 28 30 31 32 47 48 55 58 59 60 61 67 70 71 73 74 75 76 80

థర్డ్‌క్లాస్: 1 3 4 5 7 9 13 15 16 17 18 19 20 25 33 34 36 37 38 39 40 41 42 43 45 49 50 51 52 54 56 57 64 65 66 68 72 77 78 79 81 83 84 85.

అగ్రాసమీ 1.
(కోఆపరేషన్, ప్రొపాగాండతో సహా అగ్రికల్చరల్ ఎకనమిక్స్)
6 29 35 44 46 53 62 63 69 82.

అగ్రాసమీ 2.
(ప్రాక్టికల్ ఫార్మింగ్‌తో సహా యానిమల్ హజ్‌బండ్రీ మరియు ఫార్మ్ మేనేజిమెంటు)
6 14 29 44 46 53 62 63.

అగ్రికల్చరల్ బోటనీ 1
(ప్లాంట్ గ్రోయింగ్, జెనెటిక్స్ మరియు క్రిప్టోగామ్స్)
14 19 35 46 62 63 82

అగ్రికల్చర్ బోటనీ 2
(ప్లాంట్ పాథాలజీ)
6 14 29 35 46 53 62 68 69 82.

హార్టికల్చర్
6 14 29 35 53 62 63 69 82.

అగ్రికల్చరల్ కెమిస్ట్రీ
6 14 35 44 46 53 69 82

ట్యునీషియా - అల్జీరియాలతో ఘనా సంప్రదింపులు

ట్యూనిస్, జూన్ 11

ఉత్తరాఫ్రికా రిపబ్లిక్‌నుండి ప్రెంచిసేనలు వైదొలగాలని కోరుతున్న ట్యునీషియా ప్రజలకు అండగా వుంటామని, వారితో సంపూర్ణ సఖ్యతను నెరపుకుంటామని ఘనా ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

ఇక్కడ గత రెండురోజులుగా ఘనాప్రధాని డాక్టర్ న్క్రూమా అధ్యక్షతనవున్న ఘనా ప్రతినిధివర్గానికి, బోర్గిబా అధ్యక్షతన ట్యునీషియా నాయకులమధ్య జరిగిన సంభాషణల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఘనా పైవిధంగా ప్రకటించింది.

స్వాతంత్ర్యంకోసం, స్వతంత్ర యాధిపత్యంకోసం పోరుసల్పుతున్న అల్జీరియా ప్రజలకు సహాయంచేయడానికి ఘనా, ట్యునీషియాలు రెండూ తమ ఆసక్తికారం తెలిపాయి.

ఉభయదేశాల మధ్య ప్రత్యక్ష సంప్రదింపులు జరుపుతూ దానికి ఉభయులూ అంగీకరించారు. ఇందుకు అనుకూల్యంగానే ఇక్కడ నుండి ఉభయదేశాలు రాయబారులను నియమిస్తాయి.

కేంద్ర ప్రభుత్వం తమ పారిశ్రామిక శాఖను పుష్టిగా నిర్మాణంచేస్తూ ఉత్తర్వు చేసింది.

'మద్యనిషేధ చట్టం వెంటనే తొలగించాలి'

నల్లగొండజిల్లా కల్లుగీత పనివారల సంఘ తృతీయ మహాసభ తీర్మానం

గుండ్రాంపల్లి, జూన్ 10

ఆంధ్రలో అసహజమైనదిగా మద్యపాన నిషేధ చట్టాన్ని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నల్లగొండజిల్లా కల్లుగీత పనివారలసంఘ తృతీయ మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ రామన్నపేట తాలూకా గుండ్రాంపల్లిలో జూన్ 5, 6 తేదీలలో మహావైభవంగా జరిగింది. హైదరాబాదు నుండి బందరుకు వెళ్లే రోడ్డుకు ఇరుప్రక్కల తాటి ఈత కమ్మలతో విశాలంగా పాకలు వేశారు. రోడ్డువెంట మహాసభకు వచ్చేవారికి బెల్లపు, ఆరోగ్యశాఖవారి చిత్రపటాలు, ప్రచారశాఖవారి చిత్ర ప్రదర్శనలు మహాసభకు కోరి చేకూర్చినవి.

ఖాదీ గ్రామోద్యోగ మండలివారి తరఫున శ్రీ మండి జగన్నాథంగారు తాటి బెల్లం, తాటి ఈతకమ్మలు, పీచుతో, ఇతర భాగాలతో చేయబడిన వస్తువుల ప్రదర్శనం ఏర్పాటు చేసి తాటిచెట్టు కలియుగ కల్పవృక్షమని నిరూపించారు. ప్రభుత్వ ఆరోగ్యశాఖవారు ఆరోగ్య ప్రదర్శనలు, పౌరసంబంధ ప్రచారశాఖవారు వ్యవసాయ ప్రదర్శనలు ఇచ్చారు. భారతదేశ పురాతన వైభవాన్ని చాటే ఫిల్మ్‌లను ప్రచారక మోటారు పంపి ప్రదర్శించారు.

జూన్ 5వ తేదీ సాయం 2 గంటల నుంచి ప్రతినిధుల సమావేశం జరిగింది. శ్రీ ధర్మభిక్షం (యం. యల్. ఏ.) గారు అధ్యక్షత వహించారు. జిల్లాలోని అన్ని తాలూకాల నుండి 400 మంది ప్రతినిధులు సమావేశములో పాల్గొన్నారు. ఈ సందర్భములో వివిధ సమస్యలపై చర్చలు జరిగాయి.

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ పురజనులు కాగడాలతో ఊరేగింపు జరిపారు. ఇంతవరకు గ్రామసీమలలోనికి ఈత్రాగుడు ప్రాకింది. కాని ప్రభుత్వం తన నిండు దృష్టిని కదలనివ్వలేదు. నీరా పేరుతో దైవసిద్ధ పానీయ గీత కార్మికుల లంగాలిత్వమైనందున జిల్లా అని పంచనామా కేసి, కోర్టు, ముద్దాయి లాకొచ్చిని తుంటలుగా నరికి కాల్చివేయడం, కోర్టుకు ఈడ్చి జరిమానా వేయడం, కంపోజిషన్ పన్ను వైపున ఇబ్బందికలిగించడం జరుగుతున్నది. కాబట్టి వెంటనే ప్రభుత్వం మద్యనిషేధాన్ని తొలగించాలని, తెలంగాణాలో మద్యనిషేధం పెట్టాలను తలంపు మానుకోవాలని, తెలంగాణా కల్లుగీత కార్మికులున్న కట్టలు తొలగించి రక్షణ కలిగించాలని కోరారు.

గీత కార్మికులు ఏకంకావాలి

నిజామాబాదుజిల్లా గీత సంఘ కార్యదర్శి శ్రీ నర్సయ్యగారు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం జిల్లాకొక్క గీతసహకార సంఘాలకు మామిలాలిస్తామని గీత కార్మికులున్న గ్రామాలకు ఇవ్వకుండా కాంగ్రెసువారు కోరిన వర్తకస్థాపనకు మామిలాలిచ్చిరన్నారు.

ఖమ్మం అనంతపురం జిల్లాలలో కాంగ్రెసువారు కోరక, గీతసంఘము ప్రారంభించండి కోరినందున ఈ రెండు జిల్లాలలో సహకార సంఘాలకి మామిలాలు ఇవ్వలేదు. అన్నింటికంటె ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే ఆబ్కారీ శాఖను గీత కార్మికులకు అప్పగించకుండా పాలు ఇచ్చే బర్రెను పాలుపిండుకుని మేతవేయనట్టు నేటి ప్రభుత్వం ప్రవర్తిస్తోంది. కాబట్టి అన్ని జిల్లాల గీత కార్మిక ఉద్యమాలను ఒకేతాటిపై నడిపించి మన హక్కులు సాధించుకోవాలని ఉద్బోధించారు.

వరంగల్ జిల్లా గీత సంఘ కార్యదర్శి శ్రీ వీరన్నగౌడుగారు ప్రసంగిస్తూ అన్ని వృత్తులకు రక్షణ, సహకార సంఘాల అభివృద్ధి చేయుట, ఎవరివైన ఆస్తి వశపరచుకొన్నచో నష్టపరిహారం ఇచ్చుటకు అనే రాజ్యాంగ సూత్రాలను ధిక్కరించి నేటి కాంగ్రెసు పెద్దలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వరంగల్ స్థానిక గీత కార్మికులు మంత్రిగారి మాటపై సహకార సంఘం స్థాపించకుంటే మామిలా ఇవ్వలేదు. అక్కడి గీత కార్మికులు సత్యాగ్రహం, పికెటింగ్ చేసిన తరువాత లొంగి రెండో సంవత్సరం మామిలా ఇచ్చింది. అదేమాదిరి మన్నవంతా పోరాడి మన హక్కులు సాధించుకోవాలన్నారు.

నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులగు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ కల్లుగీత కార్మికులు గ్రామ గ్రామాన సంఘాలు స్థాపించుకొని ముప్తాబాల్ల, ఆబ్కారీ ఉద్యోగుల ఆటలు సాగకుండా చేయాలని, ప్రభుత్వంయొక్క తప్పుడు విధానాన్ని ఓడించాలని ఉద్బోధించారు. ఇది ఒక కల్లుగీత కార్మికుల సమస్యే కాదు. అన్నివర్గాలవారి సమస్య. మద్యనిషేధం పెడితే తద్గత ఆదాయాన్ని భూస్వాములకోసం ఎక్కువ పన్నులు అందరిపైన వేస్తారు. కాబట్టి కల్లుగీత సంఘానికి ప్రజలు తదితర వర్గాలు తమ సహాయ సహకారములు అందజేయాలని కోరారు.

సభాధ్యక్షులు శ్రీ ధర్మభిక్షంగారు మాట్లాడుతూ పదిసంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో ఆబ్కారీ చట్టాలను ప్రజలకు అనుకూలంగా మార్చకుండా ప్రజా వ్యతిరేక శాసనాలుగా రూపొందించిన వైనాన్ని వివరించారు. వైఖానసులలోనూ తేడాబుంటి 7,8 వర్ణాల చట్టాన్ని తీసి ముప్తాబాల్ల ప్రభుత్వానికి బాకీపుంటే గీత కార్మికుల వద్ద వసూలుచేయటం అన్యాయమన్నారు.

లక్షలకొద్దీ పెద్దఆస్తులు, కలిగిన ముప్తాబాల్లపైన పోరాడగలిగిన మేలేదు. ప్రభుత్వం వారికి ప్రతి సంవత్సరం క్రొత్త మామిలాలను కట్టిపెడుతున్నది. కేసీవానికే పట్టు అనే పద్ధతిని పర్యాల తాలూకాలో ప్రవేశపెట్టి, లంబగొండి ఆబ్కారీ ఉద్యోగుల ముప్తాబాల్ల వత్తిడి ఫలితంగా ఆత్మహత్యచేసుకున్నదని పలువురు తమ్ము ఈ కార్యక్రమ నిర్వాహకులు గారి . అధ్యక్షుని చెప్పుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. పేరు గాంధేయవాదితోపాటు గాంధీగారి అభిమానులు ఏవిధంగా మరచిపోయారన్నారు.

మద్యనిషేధం ఆంధ్రలో ప్రవేశపెట్టిన తిర్వాతి ఆదాయలోటుతీరు పెరుగడమే గాకుండా ఉన్నతోద్యోగులు, కేంద్రాలలో పాలు సారాబట్టీలు జరిపించగా పనున్నన్నారని చెప్పుకుంటారు. ఇంతవరకు ప్రజానీకములు బాలలోకి ఈత్రాగుడు ప్రాకింది. కాని ప్రభుత్వం తన నిండు దృష్టిని కదలనివ్వలేదు. నీరా పేరుతో దైవసిద్ధ పానీయ గీత కార్మికుల లంగాలిత్వమైనందున జిల్లా అని పంచనామా కేసి, కోర్టు, ముద్దాయి లాకొచ్చిని తుంటలుగా నరికి కాల్చివేయడం, కోర్టుకు ఈడ్చి జరిమానా వేయడం, కంపోజిషన్ పన్ను వైపున ఇబ్బందికలిగించడం జరుగుతున్నది. కాబట్టి వెంటనే ప్రభుత్వం మద్యనిషేధాన్ని తొలగించాలని, తెలంగాణాలో మద్యనిషేధం పెట్టాలను తలంపు మానుకోవాలని, తెలంగాణా కల్లుగీత కార్మికులున్న కట్టలు తొలగించి రక్షణ కలిగించాలని కోరారు.

గీత కార్మికులు ఏకంకావాలి

నిజామాబాదుజిల్లా గీత సంఘ కార్యదర్శి శ్రీ నర్సయ్యగారు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం జిల్లాకొక్క గీతసహకార సంఘాలకు మామిలాలిస్తామని గీత కార్మికులున్న గ్రామాలకు ఇవ్వకుండా కాంగ్రెసువారు కోరిన వర్తకస్థాపనకు మామిలాలిచ్చిరన్నారు.

ఖమ్మం అనంతపురం జిల్లాలలో కాంగ్రెసువారు కోరక, గీతసంఘము ప్రారంభించండి కోరినందున ఈ రెండు జిల్లాలలో సహకార సంఘాలకి మామిలాలు ఇవ్వలేదు. అన్నింటికంటె ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే ఆబ్కారీ శాఖను గీత కార్మికులకు అప్పగించకుండా పాలు ఇచ్చే బర్రెను పాలుపిండుకుని మేతవేయనట్టు నేటి ప్రభుత్వం ప్రవర్తిస్తోంది. కాబట్టి అన్ని జిల్లాల గీత కార్మిక ఉద్యమాలను ఒకేతాటిపై నడిపించి మన హక్కులు సాధించుకోవాలని ఉద్బోధించారు.

వరంగల్ జిల్లా గీత సంఘ కార్యదర్శి శ్రీ వీరన్నగౌడుగారు ప్రసంగిస్తూ అన్ని వృత్తులకు రక్షణ, సహకార సంఘాల అభివృద్ధి చేయుట, ఎవరివైన ఆస్తి వశపరచుకొన్నచో నష్టపరిహారం ఇచ్చుటకు అనే రాజ్యాంగ సూత్రాలను ధిక్కరించి నేటి కాంగ్రెసు పెద్దలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వరంగల్ స్థానిక గీత కార్మికులు మంత్రిగారి మాటపై సహకార సంఘం స్థాపించకుంటే మామిలా ఇవ్వలేదు. అక్కడి గీత కార్మికులు సత్యాగ్రహం, పికెటింగ్ చేసిన తరువాత లొంగి రెండో సంవత్సరం మామిలా ఇచ్చింది. అదేమాదిరి మన్నవంతా పోరాడి మన హక్కులు సాధించుకోవాలన్నారు.

నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులగు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ కల్లుగీత కార్మికులు గ్రామ గ్రామాన సంఘాలు స్థాపించుకొని ముప్తాబాల్ల, ఆబ్కారీ ఉద్యోగుల ఆటలు సాగకుండా చేయాలని, ప్రభుత్వంయొక్క తప్పుడు విధానాన్ని ఓడించాలని ఉద్బోధించారు. ఇది ఒక కల్లుగీత కార్మికుల సమస్యే కాదు. అన్నివర్గాలవారి సమస్య. మద్యనిషేధం పెడితే తద్గత ఆదాయాన్ని భూస్వాములకోసం ఎక్కువ పన్నులు అందరిపైన వేస్తారు. కాబట్టి కల్లుగీత సంఘానికి ప్రజలు తదితర వర్గాలు తమ సహాయ సహకారములు అందజేయాలని కోరారు.

సభాధ్యక్షులు శ్రీ ధర్మభిక్షంగారు మాట్లాడుతూ పదిసంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో ఆబ్కారీ చట్టాలను ప్రజలకు అనుకూలంగా మార్చకుండా ప్రజా వ్యతిరేక శాసనాలుగా రూపొందించిన వైనాన్ని వివరించారు. వైఖానసులలోనూ తేడాబుంటి 7,8 వర్ణాల చట్టాన్ని తీసి ముప్తాబాల్ల ప్రభుత్వానికి బాకీపుంటే గీత కార్మికుల వద్ద వసూలుచేయటం అన్యాయమన్నారు.

లక్షలకొద్దీ పెద్దఆస్తులు, కలిగిన ముప్తాబాల్లపైన పోరాడగలిగిన మేలేదు. ప్రభుత్వం వారికి ప్రతి సంవత్సరం క్రొత్త మామిలాలను కట్టిపెడుతున్నది. కేసీవానికే పట్టు అనే పద్ధతిని పర్యాల తాలూకాలో ప్రవేశపెట్టి, లంబగొండి ఆబ్కారీ ఉద్యోగుల ముప్తాబాల్ల వత్తిడి ఫలితంగా ఆత్మహత్యచేసుకున్నదని పలువురు తమ్ము ఈ కార్యక్రమ నిర్వాహకులు గారి . అధ్యక్షుని చెప్పుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. పేరు గాంధేయవాదితోపాటు గాంధీగారి అభిమానులు ఏవిధంగా మరచిపోయారన్నారు.

మద్యనిషేధం ఆంధ్రలో ప్రవేశపెట్టిన తిర్వాతి ఆదాయలోటుతీరు పెరుగడమే గాకుండా ఉన్నతోద్యోగులు, కేంద్రాలలో పాలు సారాబట్టీలు జరిపించగా పనున్నన్నారని చెప్పుకుంటారు. ఇంతవరకు ప్రజానీకములు బాలలోకి ఈత్రాగుడు ప్రాకింది. కాని ప్రభుత్వం తన నిండు దృష్టిని కదలనివ్వలేదు. నీరా పేరుతో దైవసిద్ధ పానీయ గీత కార్మికుల లంగాలిత్వమైనందున జిల్లా అని పంచనామా కేసి, కోర్టు, ముద్దాయి లాకొచ్చిని తుంటలుగా నరికి కాల్చివేయడం, కోర్టుకు ఈడ్చి జరిమానా వేయడం, కంపోజిషన్ పన్ను వైపున ఇబ్బందికలిగించడం జరుగుతున్నది. కాబట్టి వెంటనే ప్రభుత్వం మద్యనిషేధాన్ని తొలగించాలని, తెలంగాణాలో మద్యనిషేధం పెట్టాలను తలంపు మానుకోవాలని, తెలంగాణా కల్లుగీత కార్మికులున్న కట్టలు తొలగించి రక్షణ కలిగించాలని కోరారు.

గుంటూరు జూట్ మిల్లు కార్మికుల సమ్మె

గుంటూరు, జూన్ 11

గుంటూరు జూట్ మిల్లు కార్మికులు నిన్న సాయంకాలం నుండి సమ్మె చేస్తున్నారు.

అర్హతకి సుబ్బయ్య అనే వర్కరును ఉదయం 9 గంటలకు డైరెక్టరు తమ ఆఫీసుకు పిలిచి ఉద్యోగి వెంటనే లేచి వెళ్లమని తమకనుకూలంలేదని పని నుండి తొలగిస్తూ మెమోయిచ్చి బయటకు పంపారు.

ఈ విషయమై సంప్రదింపులకు యూనియన్ కార్యకర్తలు ప్రయత్నించగా విఫలమైనది.

కార్మికులు సాయంత్రం 6 గంటల వరకు డైరెక్టరుపుర్మెన్ వేచారు. యూనియన్ కార్మికులను యజమాని పంపివేశాడు. యజమాని నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా కార్మికుల సమావేశం జరిపి అర్హతగల సుబ్బయ్యను వెంటనే పని లోకి తీసుకోవాలని తీర్మానించారు.

ఈరోజు ఉదయంగూడా యజమానులు సంప్రదింపులకు అంగీకరించిన సమ్మె కొనసాగుతున్నది. ఒక్క కార్మికుడుగూడా పనిలోకి పోకుండా సమ్మె సర్వాయంగా సాగుతోంది.

కార్మికుల కోర్కెలు ఇవి: అర్హతగల సుబ్బయ్యను వెంటనే పని లోకి తీసుకోవాలి. బట్వాడా యిచ్చుటలో యూనియన్‌వారి తగ్గింపులను సవరించాలి. బట్వాడాను మ్యూటీమీద పున్నప్పుడే యివ్వాలి. అర్హత 15 నూలి గల సమ్మెలో యిచ్చుటకు అంగీకరించి వది వెంటనే యివ్వాలి. మిగిలిన అన్ని సమస్యలు (లోగడ అంగీకరించినవి) అమలు జరిపేవరకు సమ్మె విరమించరాదని తీర్మానించారు.

మైకా కార్మిక మహాసభ 29వ తేదీకి వాయిదా

గూడూరు, జూన్ 10

నెల్లూరుజిల్లా కలిచేడు మైకా మైనింగ్ కేంద్రంలో జూన్ 15వ తేదీ జరగవలసిన 3వ ఆంధ్ర ప్రదేశ్ మైకా కార్మిక మహాసభ జూన్ 29వ తేదీ నాటికి వాయిదా పడింది.

పంచాయితీ ఉపఎన్నికలో కమ్యూనిస్టు విజయం

తగరపువలస, జూన్ 10

మునిపట్నం తాలూకా తగరపువలస గ్రామపంచాయితీ ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఆలేటి గురువులు, కాంగ్రెసు అభ్యర్థికంటే 46 ఓట్లు మెజారిటీతో ఎన్నికయ్యారు.

తంగా ఎత్తివేసింది.

పోచంపల్లిలో సర్వోదయ పేరుతోనిషేధం పెట్టి 80 కుటుంబాల వారికి పనిలేకుండా చేశారు. ఇతర ప్రాంతాలకు వలసవెళ్లేపరిస్థితి కల్పించారు. తమ బంధువులకు తమపార్టీకి చందాలిచ్చే వారికి నష్టంకలుగుతుందనే భావంతో ముప్తాబాల్ల పద్ధతిని తొలగించడానికి నేటి ప్రభుత్వం ఇష్టపడటం లేదన్నారు.

పిమ్మట శ్రీ రాఘవరెడ్డి బుర్రకథ దళంవారు గీతపనివారల సమస్యలపై సాంఘిక పాటలు, పిట్టలదొర వేషాలు, గొల్లసుద్దులు, మొదలగు వైజ్ఞానిక ప్రదర్శనాలు ఇచ్చారు.

కార్యవర్గం ఎన్నిక

శ్రీ వి. ధర్మభిక్షం (ఎం. ఎల్. ఏ.) గారు అధ్యక్షులుగా ఈ దిగువ పేర్కొన్నవారితో జిల్లా కల్లుగీత పనివారల సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఉపాధ్యక్షులు: శ్రీ కె. ఈశ్వరయ్య, శ్రీ లక్ష్మీపతి; సంయుక్త కార్యదర్శులు: శ్రీ పి. ఊకయ్య గౌడ్, శ్రీ పలసభిక్షం; కోశాధిపతి: శ్రీ బుర్ర గోపాలం.

సభ్యులు: శ్రీమతులు అంజయ్య, బి. బుచ్చయ్య (నల్లగొండ), పి. వెంకట్రాములు, సంకటయ్య, బుచ్చయ్య, పుల్లయ్య (నూర్యాపేట) సుబ్బవీరయ్య (మునగాల); ఎల్లయ్య (మిర్యాలగూడెం); ఎస్. ఎల్. ముత్యాలు, పి. రాములు (రామన్నపేట), రావుల మైసాగౌడ్, సారా నాగయ్య (భువనగిరి), వెంకటనారాయణ (పులిజూరు నగర్), కొండ నాగులు, బుసిరెంపల మూర్యయ్య (నల్లగొండ), మల్లయ్య (పులిజూర్ నగర్), దేవరకొండ తాలూకానుండి ఇద్దరిని చేర్చుకోవాలని తీర్మానించారు.

'శివాయి జమా భూములన్ని సక్రమంగా పంచిపెట్టాలి'

అనంతపురంజిల్లా రైతుసంఘ కార్యవర్గ విస్తృత సమావేశం విజ్ఞప్తి

అనంతపురం, జూన్ 10

అనంతపురం జిల్లాలో లక్షలాది ఎకరాల శివాయి జమా భూములను సక్రమంగా పంచి అధికారికోత్పత్తికి భూమికోవాలని, ఈ ఏడు తక్కావీ పంతులను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇక్కడ జరిగిన జిల్లాలోని సంఘ కార్యవర్గ విస్తృతసమావేశంలో తీర్మానించారు.

జిల్లా రైతుసంఘ అధ్యక్షులు అనీలం రాజశేఖరరెడ్డిగారు ఈ సమావేశానికి అధ్యక్షులు వహించారు. వివిధ తాలూకాలనుండి 50 మంది జిల్లా రైతుసంఘ కార్యకర్తలు హాజరైనారు.

జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఐ. సదాశివన్ గారు మొన్ననే హైదరాబాదులో జరిగిన ప్రదేశ్ రైతు మహాసభలో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలు, రైతుసంఘాల నిర్మాణాన్ని గురించి వివరించారు.

అనంతపురంజిల్లాలో శివాయి జమా భూముల పంపకంలో ప్రభుత్వం అవలంబించే అనేక అపమార్గాల వల్ల వందలాది ఎకరాలు పట్టాలు గల్గిన కుటుంబంలో పట్టాలేని వ్యక్తులకు ప్రభుత్వం శివాయి జమా పట్టాలు కల్పిస్తున్నది. అలాగే 5 ఎకరాలు పట్టావున్నంత మాత్రాన, ఆ కుటుంబంలో పనిచేసే వ్యక్తులున్న వ్యక్తికి పేదలకు పట్టా యివ్వ నిరాకరించడం దారుణం. ఏండ్ల పరబడి యిచ్చిన అర్జీలకు అతీగతీలేదు. ఒక్క గ్రామంలో వచ్చిన అర్జీలను సంపూర్తిగా విచారించడం లేదు. సర్వేనెంబర్లు తెలుపు జాబితాను జి.వో. ప్రకారం రెవిన్యూఅధికారులు ప్రజలకు అందచేసి ఏర్పాట్లు చేయలేదు. అలాగే పట్టాలు పొందిన పేదలను భూస్వాములు భూముల్లో ప్రవేశింపనీయడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం పేదల తరఫున పోలీసుసాయం పంపకతప్పదని కోరుతూ తీర్మానించారు.

రిస్టురెమిషన్ ఇవ్వాలి

జిల్లాలోని అన్నిప్రాంతాలలో పైతం నీరుకు వర్షంలేదు. ఈవిషయం అన్నిరాజకీయ పార్టీల నాయకులు అనుమోదించినా; కనీసం జిల్లాకలెక్టరు సిఫార్సుచేసిన గ్రామాలకు అయినా రిస్టురెమిషన్ యివ్వాలని కోరారు.

జిల్లా అంతటా ఈఏడు తక్కావీ ఎకరువు అప్పులను వాయిదావేసి, ప్రస్తుతం రైతాంగం విత్తనం వగైరా వేసుకొనడానికి ప్రభుత్వం తగువిధాల సహాయం చేయాలని కోరారు.

జిల్లాలో అనేక ప్రాంతాలలో కనిపిబావుల సేద్యం గిట్టక రైతులు ఎంతో బాధపడుతున్నారు. ఇందుకు విద్యుచ్ఛక్తి సరఫరా కావాలి. అనంతపురం - పెనుగొండ - ఉరవకొండ, రాయదుర్గం కళ్యాణదుర్గం వగైరా తాలూకాలలో కొన్ని పథకాలు మంజూరుఅయినవి. కట్టే గిట్టుబాటు కావడంలేదని వీటిని అమలు జరపకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది. నూటికి 6 రూపాయలు గిట్టుబాటు పథకాన్ని ప్రభుత్వం అమలుజరపాలని కోరారు.

జిల్లాలో హరిజన ఇళ్ళస్థలాలు నిమయంలో ఏస్థాయిగా జాప్యం జరుగుతున్నది. రిజర్వు అధికారులు అనుమోదించిన పథకాలకు కొందరు కాంగ్రెసు శాసనసభ్యుల కోర్కెల వల్ల ఆటంకం ఏర్పడింది. నందనవనం వగైరా పల్లెలు ఇందుకు ఉదాహరణలు. కాబట్టి ప్రభుత్వం హరిజనులకు స్థలాలు త్వరగా మంజూరు చేయాలని కోరారు.

పెనుగొండ తాలూకా వెంకటమ్మ చెరువు వద్దగా 6 గ్రామాల రైతులు 60 ఏళ్ళుగా లక్షలాది రూపాయలు ఖర్చుచేసి 3000 ఎకరాల భూమిని సాగులోనికి తెచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ భూమిని రిజర్వు అడవిగా మార్చింది. జనాభావృద్ధి ప్రదేశం కొండప్రాంతం కాబట్టి వీటిని అనుమతివ్వకుండా" గానే ఉత్తర్వుచేసి ఆ 3,000 ఎకరాలను సాగులోనికి తేవడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.

జిల్లారైతుమహాసభను ఆగస్టు 24, 25 వ తేదీలలో కల్యాణదుర్గంలో జరపాలని ఇందుకు ఏడుగురితో కూడిన సన్నాహక కమిటీని ఏర్పాటుచేశారు. ఇదే సందర్భంలో రాష్ట్ర రైతు సంఘ కార్యవర్గ సమావేశం 22, 23 వ తేదీలలో కల్యాణదుర్గంలో సమావేశ పర్చాలని కోరారు.

ఈ మహాసభకు శ్రీ వై. బి. కృష్ణారావు, అనుగ్రహ లక్ష్మీకాంతమ్మ రెడ్డి, కె. ఎల్. నరసింహారావు, తరిమెల నాగిరెడ్డి, వై. ఈశ్వరరెడ్డి, రామ నారాయణరెడ్డి, వాసిరెడ్డి గోపాలకృష్ణయ్య, మైసూరునుండి శ్రీ కిన్కిలయ్య వగైరా రైతునాయకులు అధ్యక్షులు ఆహ్వానించాలని తీర్మానించారు.

అగ్నిప్రమాదాలు

యేనుదూరులో 117 ఇళ్లు దగ్ధం

పాల్వంచ, జూన్ 11

పాల్వంచ తాలూకా యేనుదూరులో ఈనెల 7 వ తేదీ రాత్రి నిప్పంటుకొని 117 ఇండ్లు కాలిపోయాయి. 80 సంవత్సరాల వృద్ధురాలు మంటలలోచిక్కి బుగ్గిపాలైంది.

ఈ గ్రామంలో గత నెల 5 వ తేదీన 51 యిండ్లు కాలిపోయినవి. ఇందుకు కారకుడైన గ్రామ పంచాయితీబోర్డు కార్యదర్శి కె. నారాయణస్వామిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సారి పాల్వంచ తాలూకా మునసబు కోర్టులో విచారణ జరుగుతున్నది.

ఈ నెల 7 వ తేదీ రాత్రి తిరిగి నిప్పంటుకొన్నది. 80 పశువులు చచ్చిపోయాయి. ఫారెస్టు కంట్రాక్టరు లక్ష్మారెడ్డిగారి వంటచెరకు 30 లారీల వరకు బూడిదయిపోయింది. ప్రజలంతా కట్టుబట్టలతో బయటపడ్డారు. సుమారు లక్షరూపాయల విలువల ఆస్తి నష్టమైనట్లు అంచనా. చాలామంది ప్రజలు నిలువ నీడలేక, తిండి గింజలు లేక నల్లడిల్లిపోతున్నారు. గ్రామ తగాదాల పరిణామమే అగ్నిప్రమాదానికి కారణమని తెలుస్తున్నది.

ఇంటూరులో

తెనాలితాలూకా ఇంటూరుగ్రామ హరిజనవాడలో ఈనెల 9 వ తేదీ మధ్యాహ్నం 11 పూరి పాకలు, 3 చావిళ్ళు తగులబడి పోయినవి. సు 4 వేల రూపాయల విలువగల ఆస్తి నష్టమైంది. తెనాలి అగ్నిమాపక దళంవారువచ్చి మంటలను ఆర్పారు. అగ్నిబాధితులు రెవిన్యూ డిపార్టుమెంటువారిని, స్థానిక పంచాయితీ బోర్డు వారిని తగు సహాయం చేయవలసిందిగా కోరారు.

కొండముదిలో

తెనాలి తాలూకా కొండముది గ్రామంలో శ్రీ వి. హనుమంతరావు అను ఆసామికి సంబంధించిన 30 ఎకరాల గడ్డివాము తగులబడిపోయింది. గుంటూరు అగ్నిమాపక దళంవారు వచ్చి నిప్పులు ఆర్పారు. ఇండ్లకు మాత్రం ఎలాంటినష్టం సంభవించలేదు.

తుపారులగూడెంలో

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకా తుపారుల గూడెంలో ఈనెల 7 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. 16 యిండ్లు పూర్తిగా కాలిపోయినవి. సుమారు 6000 ల రూపాయల ఆస్తి నష్టమైంది. నిడదవోలు అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలను ఆర్పారు. అగ్నిప్రమాదాల పరిణామమే అగ్నిప్రమాదానికి కారణమని తెలుస్తున్నది.

తెగ్గిలలు

నెల్లూరుజిల్లా

విద్యార్థులకు అన్యాయం

మనూరు, జూన్ 12 [illegible] శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ [illegible] యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు ప్రకటించబడినాయి. తమ పిల్లలను ప్రయూనివర్సిటీ కళాశాలలోనో, [illegible] సాంకేతిక సాంకేతికశాలలోనో చేర్చుదామని సిద్ధపడి కొన్ని తాపత్రయపడుతున్న తల్లిదండ్రులకు ఈ పరీక్షాఫలితాలు నిరాశ కలిగించాయి.

ఒక్క నెల్లూరుపట్టణంలోని 14 పాఠశాలల ఫలితాలు అనగా 2000 మంది విద్యార్థుల ఫలితాలు ప్రకటింపబడలేదు. దానికి యూనివర్సిటీ అధికారులు చెప్పే కారణాలు ఇవి: నెల్లూరులోని ఒకానొక కేంద్రంలో ప్రశ్నాపత్రం లిప్తిపోయిందట. పరీక్షా ఫలితాలు తొందరపడి విద్యార్థుల ప్రశ్నాపత్రాన్ని ఈవిధంగా కొట్టారని తెలిసిందట. ఉదయం 10 గంటలకు తప్పిపోయిన ప్రశ్నాపత్రం 12-30 గంటలలోపు అనగా 2½ గంటల లోపున వివిధ కేంద్రాలలో నుండే 2000 మంది విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగపడగలదో యూనివర్సిటీ అధికారులు యోచించలేదు. ఈ నిర్లక్ష్యధోరణి చర్యను విద్యార్థి లోకమంతా ఖండించాలి.

విద్యార్థుల గందరగోళ మరల పరీక్షలు వేయవలసిన, లేదా వచ్చిన మార్కులలో నూటికి 5 మార్కులు తీసివేస్తారని, పరీక్షలకు హాజరైన విద్యార్థులు, వారి తలిదండ్రులు ఆందోళనపడుతున్నారు.

మొదటి అంశమే భాగ్యమైతే మరల విద్యార్థులకు ఏమూరు నెల రోజులు ప్రైయివ్వనలసి వుంటుంది.

అప్పటికి పైతరగతులకు పోయే వారికి అన్ని ముఖ్యకేంద్రాలలో సీట్లు పూర్తిఅయిపోతాయి. రెండవ అంశమే భాగ్యమైతే 100కి 15 మందికూడ ఉత్తీర్ణులుకారు.

యూనివర్సిటీ అధికారులు 2000 మంది పరీక్షాఫలితాలను ఆపివేయడం చాల ఆక్షేపణీయం. ఈ 2000 మందిలో పేదవిద్యార్థులు, ఉపాధ్యాయుల, ఎస్. జి. టి. ల పిల్లలు ఎంతోమంది వున్నారు. కావున వివిధ విద్యార్థిసంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఏకమై యూనివర్సిటీవారి చర్యను ఎదుర్కొనాలి. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో మిగిలిన యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు వెంటనే ప్రకటించాలని, మొత్తం మీద 50 శాతంకంటే తక్కువ లేకుండా విద్యార్థులను ఉత్తీర్ణులను చేయాలని కోరాలి.

ఇట్లు,

యస్. వి. కృష్ణయ్య,

విద్యార్థి సెక్రటరీ మరియు కార్యకర్త

వెంకటగిరి.

పడగాల్పులవల్ల ఒక వృద్ధుని మృతి

వెల్లటూరు, జూన్ 11

ఊరూ, పేరూ తెలియని 70 సంవత్సరాల వృద్ధుడొకరు నిన్న ఇక్కడ పడగాల్పులవల్ల మరణించాడు. గత పదిరోజులుగా ఇక్కడ పడగాల్పులు తీవ్రంగానే స్తున్నాయి.

సభలు సమావేశాలు

నింతలపూడి తాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ సమావేశం ఈ నెల 16 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు చింతలపూడిలో జరుగుతుంది. సమావేశానికి శ్రీ ఉద్దరాజు రామం (ఎం.పి.) గారు హాజరవుతారు.

పెండ్లి కానుకలు

పర్వతాపురము, జూన్ 11

పర్వతాపురము తాలూకా నిండుపాము మాదిగవాడలో వివాహాల సందర్భంలో ఇరువురు కమ్యూనిస్టు పార్టీనిధికి రు 25 లు కానుకగా యిచ్చారు.

అదే విధంగా చిలకలూరిపేట పట్టణంలో వివాహాల సందర్భంలో రు 31 లు కానుకగా యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ

అనంతపురం, కాకినాడలలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో బి. ఇ. డిగ్రీ కోర్సు ప్రవేశములకు సంబంధించిన ప్రకటనను సవరణ మరియు వయస్సు పరిమితి, రిజర్వుడులకు ఆధారపడు నియమములు.

అనంతపురం, కాకినాడలలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో బి. ఇ. డిగ్రీ కోర్సులకు ప్రవేశము కోరుచూ వయస్సు పరిమితిలో యీ క్రింది విధంగా మార్పు చేయడమైనది.

వయస్సు పరిమితి: అనంతపురం, కాకినాడ కళాశాలలోని బి. ఇ. డిగ్రీ కోర్సులకు ప్రవేశమునకు ఒక అభ్యర్థి 31-10-1958 నాటికి 17 సంవత్సరాలు పూర్తిగా కల్గియుండి, ఆ తేదీ నాటికి 22 సం॥ లు దాటకుండా వుండాలి. ఈ నిబంధన షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతుల, పాకిస్తాన్ నుండి వచ్చినవారి విద్యార్థులకు వర్తించదు. వీరికి గరిష్టపరిమితిఅయిన 22

సాంకేతిక విద్యాశాఖ- ఆంధ్ర ప్రదేశ్

ఈ నెలలోనూ మైనింగ్ ఇన్స్టిట్యూటుల పాలిటెక్నిక్‌ల డిప్లొమా తరగతులకు ప్రవేశములు.

3-6-1958 తేది 'విశాలాంధ్ర' 4 వ పేజీలో ప్రచురింపబడిన ప్రకటన.

పై ప్రకటనలోని షరతు 13 (ఎ) మరియు 13 (బి) నందలి నియమములను సవరించుతూ తెలియజేయునదేమనగా, ఎస్. యస్. యల్. సి. పరీక్షలో టైఫర్ కోటెడ్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్యాసయిన వారికి లేక హెచ్. యస్. సి. (టెక్) పరీక్షలో ప్యాసయిన వారికి మీనో తిడితే అభ్యర్థులకు యిన్స్టిట్యూట్‌లోని మైనింగ్ ఇన్స్టిట్యూట్స్ మరియు పాలిటెక్నిక్‌లలో ప్రవేశములు యిచ్చు సందర్భమున ప్రత్యేకత చూపబడును.

2. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో టైఫర్ కోటెడ్ ఇంజనీరింగ్ కోర్సు ప్యాసయిన అభ్యర్థులకు లేక హెచ్. యస్. సి (టెక్) పరీక్షలో ప్యాసయిన వారికి యితరులకంటె మార్కుల నిమయంలో కొంత ప్రత్యేకత చూపబడును.

డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,
ఆంధ్ర ప్రదేశ్

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారి

నోటీసు

ది 20-11-52 జి. ఓ., నెం.4741 పి. డబ్ల్యు ప్రకారం, వాలంటరీ అప్పీలును గవర్నమెంటు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టి, ఎలక్ట్రికల్ సర్వీసు కనెక్షనులను మంజూరు చేయించుకున్న వారందరకు (Consumers) సదరు అప్పీలు 30% లేటు ఫీజుతో (రసంలు దాటిన కేసులకు) రిఫండు యిచ్చుటకు విజయవాడ సూపరింటెండింగ్ ఇంజనీరు (ఎలక్ట్రికల్)వారిచే నిర్ణయించబడింది.

ఈ పైనుదహరింపబడిన ఎలక్ట్రిసిటీ వాడుకదారులు వారివద్దనున్న పర్మనెంట్ రసీదులను-సదరు అప్పీలను రిఫండు చేయుటకు దరఖాస్తు పూర్వకంగా కోరుతూ సూపరింటెండింగ్ యింజనీరు వారి ఆఫీసుకు పంపవలసినదిగా కోరడమైనది. ఆ రసీదులతోబాటు వారి పూర్తి చిరునామాను యీ ఆఫీసుకు తెలుపవలెను. పర్మనెంటు రసీదులు ఈ ఆఫీసుకు చేరినవెంటనే అప్పీలను రిఫండు చేయుటకు తగుచర్య తక్షణమే తీసుకొనబడును. పర్మనెంటు రసీదులను పంపుతూ అప్పీలను రిఫండు చేయవలసినదిగా కోరుతున్న అప్లికేషనులతో వారి పూర్తి చిరునామా వుదహరించవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
(ఎలక్ట్రికల్),
ఆపరేషన్, విజయవాడ 2.

లెబనాన్‌లో పలుచోట్ల అవాంతర పరిస్థితి: బీరుట్ ప్రభుత్వ ప్రకటన

బీరుట్, జూన్ 12

లెబనాన్‌లోని కొన్ని ప్రాంతాలలో అవాంతర పరిస్థితులు ఏర్పడినట్లు ఈనేళ బీరుట్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అవాంతర పరిస్థితులు ఏర్పడిన ప్రాంతాలు ఏవో మాత్రం ఆ ప్రకటనలో పేర్కొనలేదు.

లెబనాన్‌లోని చాలా ప్రాంతాలలో బీరుట్ ప్రభుత్వ ఆజ్ఞలు చెల్లబడి కొనటంలేదని తెలుస్తోంది.

ట్రిపోలీలోను, డ్రూజ్ తెగవారు నివసించే ప్రాంతంలోను విప్లవకారులు ప్రభుత్వ సేనలను ముప్పతిప్పలుపెట్టి, మూడు చెరువుల నీళ్ళు తాగిస్తున్నట్లు తెలియవస్తున్నది. ప్రభుత్వ సైనిక స్థావరాలపై విప్లవకారులు దాడులు సాగిస్తున్నారని లెబనాన్ సైనికాధికారి ప్రకటించింది.

డ్రూజ్ తెగవారు కీలకమైన బీరుట్ - డమాస్కస్ రోడ్డును విచ్ఛేదం చేయటానికి ప్రయత్నించారనీ, ప్రభుత్వ సేనలు ఆ ప్రయత్నాన్ని ప్రస్తుతానికి నిమ్మ చేయగలిగినవనీ, అక్కడ ఇంకా పోరాటం సాగుతూనేవున్నదనీ బీరుట్‌కు చేరుతున్న సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

భద్రతా సమితి తీర్మానానికి హర్షం

లెబనాన్‌కు పరిశీలకులను పంపించాలంటూ భద్రతా సమితి చేసిన తీర్మానానికి బీరుట్ ప్రభుత్వ వర్గాలవారు హర్షం ప్రకటించారు.

ఒకవేళ పరిశీలకులు లెబనాన్‌కు వచ్చినప్పటికీ, వారు లెబనాన్ - సిరియా సరిహద్దులకుపోగల అవకాశం అంతగా లేదని బీరుట్‌లోని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు. ఎందుకంటే, లెబనాన్ - సిరియా సరిహద్దు ప్రాంతాలలో హైచ్చు భాగం ప్రస్తుతం విప్లవకారుల స్వాధీనం లోనే వున్నవి. అందుచేత విప్లవకారులకు సిరియా ప్రభుత్వం ఆయుధాలు సరఫరా చేస్తున్నదీ లేనిదీ తేల్చటం పరిశీలకులకు సాధ్యంకాదని ఆ వర్గాలవారు భావిస్తున్నారు.

లెబనాన్‌లో అత్యవసర పరిస్థితి

బీరుట్, జూన్ 12

దేశంలో పరిస్థితులు మరింత విషమించడం కారణంగా విప్లవకారుల కేంద్రాలలోని కొన్ని ప్రాంతాలలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు లెబనాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఆ అత్యవసర పరిస్థితులేర్పడ్డ ప్రాంతాలేవో అధికారపూర్వకంగా ప్రకటన వెలువడకపోయినా, ట్రిపోలీ, బారూక్ ప్రాంతాల్లోని విప్లవకారుల కేంద్రాలకు సరిహద్దున వున్న ప్రాంతాలేనని భావించబడుతోంది.

ఉత్తరలెబనాన్‌లో, ట్రిపోలీలో, ప్రధాన విప్లవకారుల స్వాధీనంలోవున్న బారూక్ ప్రాంతంలోను గత 24 గంటలుగా తీవ్రపోరాటం జరుగుతోందని వార్తలు తెల్పుతున్నాయి.

మొన్న మంగళవారం రాత్రి, బుధవారం ఉదయంకూడా ట్రిపోలీలో విప్లవకారులతో ప్రభుత్వ సైన్యాలు అనేక గంటలపాటు తీవ్రపోరాటం సాగించాయని ఒక సైనికశాఖ కార్యాలయంనుండి ప్రకటన వెలువడింది. విప్లవకారులు సైనిక స్థావరాలపై దండెత్తునని కూడా ఆ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంలో చనిపోయినవారిని గూర్చిగాని, గాయపడ్డవారిని గూర్చిగాని వివరాలేవీ తెలియలేదు.

బీహార్ ప్రజల దురవస్థలు

వడదెబ్బకుతోడు తినడానికి తిండి, త్రాగడానికి నీరూ లేనిస్థితి

పాట్నా, జూన్ 12

గత కొద్దిరోజులనుంచీ బీహార్‌లో ఉధృతంగావున్న వడగాలి మూలంగా ఆ రాష్ట్రంలో తినడానికి తిండి, త్రాగడానికి నీరూ లేక ప్రజలు యమయాతనలు పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

బావులు, చెరువులు - అన్నీ ఎండిపోతున్నాయి. ఇటీవల వడదెబ్బకు అనేకమంది చనిపోయినట్లు ప్రకటించబడింది. అందులో కొంతమంది త్రాగడానికి నీరులేకనే ప్రాణాలు కోల్పోయినట్లు ఇప్పుడు తెలియవస్తోంది.

ఈ వారంలో సాహబాద్ జిల్లాలో 18 మంది, ముజఫర్‌పూర్‌లో ఏడుగురు, పూర్ణియా జిల్లాలో ఆరుగురు, హజారీబాగ్‌లో అయిదుగురు, పాట్నాలోనలుగురు, చాంపరాన్‌లో నలుగురు, సింగ్‌భూమ్‌లో ఒకరు, ధన్‌బాద్‌లో మళ్ళీరూ వడదెబ్బకు చనిపోయినట్లు వార్తలు చేరాయి. మొత్తం రాష్ట్రంలో యిప్పటివరకూ 250 మందివరకూ వడదెబ్బకు ఆహుతి అయ్యారు.

ప్రజలు వడదెబ్బకి తట్టుకోలేక బాధపడుతూవుంటే, దానికితోడు మశూచి, కలరా మొదలుగాగల అంటువ్యాధులు ప్రబలమయ్యాయి. ఈ రాష్ట్రంలో ఏడేండ్లకొకసారి మశూచి వ్యాధి ముమ్మరంగా వ్యాపించడం మామూలు. 1951 లో మశూచివ్యాధి వచ్చినప్పుడు ప్రతి వెయ్యిమందికీ ముగ్గురు చొప్పున మశూచి వ్యాధితో చనిపోయారు. ఈ సారి వ్యాధి వ్యాప్తి అంతఉధృతంగా లేదు. ఇప్పటివరకూ మశూచివలన ఏడ్గురు, కలరావలన 61 మంది చనిపోయినట్లు అధికార ప్రకటన ఈ వారాంతంలో వెలువడింది.

సాధారణంగా ఉత్తర బీహార్‌లో వేసవిలో వేడి అంత తీవ్రంగా వుండదు. దక్షిణ బీహార్‌లోనే వేడి హెచ్చు. కాని ఈ సంవత్సరం ఉత్తర బీహార్‌లోకూడా వడదెబ్బకు 48 మంది చనిపోయారు.

వడదెబ్బ తగలకుండా వుండటానికి ఉల్లిపాయలు, కాచిన పచ్చి మామిడికాయల ప్రజలు విరివిగా వాడుతున్నారు. వీటిని హెచ్చుగా తింటే వడదెబ్బకు గురికారనే ఇక్కడి ప్రజలనుభవం.

మొన్న పక్రవారంనాడు బీహార్‌లో అక్కడక్కడ చిన్నకుఱ పడటంవలన ప్రజలు విపరీతమైన ఎండవేడిమినుండి కొంతవరకు విముక్తి అయినట్లు భావించారు. ఈ వర్షాలు పడిన తరువాత ఉష్ణోగ్రత 106 డిగ్రీలకు లగ్గింది. కాని ఇప్పుడుమరల ఉష్ణోగ్రత 111 డిగ్రీలకు చేరుకొంటున్నది.

ఇప్పుడు అన్నింటికంటే హెచ్చు నీటికొరతను ఎదుర్కొనవలసి వచ్చింది. నీరులేక అత్యంత ప్రమాదపరిస్థితి ఏర్పడేటట్లువుంది. అందువలన ప్రభుత్వం నీటి సమస్యను అత్యంత ప్రధాన సమస్యగా పరిగణించి, దానిని పరిష్కరించడానికి యత్నించుతున్నదని వేసవి ఆహార, ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ వీరాచంద్ పటేల్ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

బిహార్ పరిశీలక బృందం

బిహార్, జూన్ 11

లెబనాన్‌లోని విప్లవకారులకు సిరియానుంచి ఆయుధాలు సరఫరా అవుతున్నదీ లేనిదీ తేల్చేనిమిత్తం పంపించే బిహార్ పరిశీలకుల బృందంలో భారతదేశ ప్రతినిధికూడా వుండాలని బిహార్ ప్రధాన కార్యదర్శి హోమ్‌ఫర్డ్ నిశ్చయించినట్లు తెలుస్తోంది. భారతదేశ ప్రతినిధితోపాటు, నార్వే, ఈక్వెడార్ దేశాల ప్రతినిధులుకూడా ఈ పరిశీలకుల బృందంలో వుండాలని హోమ్‌ఫర్డ్ నిశ్చయించారు.

లెబనాన్ విదేశాంగమంత్రి మాలిక్‌తోను, సిరియా అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఒమర్ లూత్ఫీతోను, మరికొందరితోను చర్చలు జరిపిన మీదటనే హోమ్‌ఫర్డ్ ఈ నిర్ణయం చేశాడని తెలుస్తోంది.

మునగాల రాజా మృతి

హైదరాబాద్, జూన్ 12

మునగాల రాజా శ్రీ యస్. వి. రంగారావు గతరాత్రి ఇక్కడ తన స్వగృహంలో మరణించారు.

ఆయన వయస్సు 81 సంవత్సరాలు.

మునిసిపాలిటీలలో స్త్రీలకు హెచ్చు ప్రాతినిధ్యం

ఉపరాష్ట్రపతి శ్రీరాధాకృష్ణన్ సూచన

కాకినాడ, జూన్ 12

మున్సిపాలిటీలలో స్త్రీలకు ఇప్పటికన్నా హెచ్చు ప్రాతినిధ్యం ఒసగాలని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ తన గౌరవార్థం స్థానిక పురపాలక సంఘంవారు ఏర్పాటు చేసిన పౌరసన్మాన సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

గుంటూరులో 1200 మంది కార్మికుల సమ్మె

శ్రీ భజరంగా జూట్ మిల్లులో

హైదరాబాద్, జూన్ 12

గుంటూరులోని శ్రీ భజరంగా జూట్ మిల్లులోని దాదాపు 12 వందలమంది కార్మికులు నిన్నటి నుండి కాలనిర్ణయంలేకుండా సమ్మె ప్రారంభించారు.

ఒక కార్మికుని అక్రమంగా బర్తరఫుచేసిన కారణంగా వారుసమ్మెను ప్రకటించారని ఇక్కడికి చేరిన వార్తనుబట్టి తెలుస్తోంది.

ఎగువ సభకు నామినేషన్లు

హైదరాబాదు, జూన్ 12

సాంస్కృతిక, కళాత్మక, విజ్ఞాన రంగాలలోను, ఇతర రంగాలలోనూ ప్రముఖులయిన వారినే ఎగువసభకు నామినేట్ చేస్తానని ముఖ్యమంత్రి నేడుపత్రికా విలేఖరులతో అన్నారు. నామినేట్ చేయబడే వారిపేర్లు ఈ నెల 30 వ తేదీన నిర్ణయమవుతాయని అన్నారు.

గుంటూరులో పడదెబ్బకు ఇద్దరు ఆహుతి: ఉష్ణోగ్రత 118 డిగ్రీలు

గుంటూరు, జూన్ 12

నిన్న గుంటూరులో ఉష్ణోగ్రత 118 డిగ్రీలకు పెరగడంతో ఇద్దరు వడదెబ్బతగిలి చనిపోయారు.

వడదెబ్బకు గురియై అనేకమంది ఆసుపత్రులలోచేర్చి చికిత్స చేయించారు.

నేడు గుంటూరు పట్టణంలో మనుష్య సంచారం తగ్గిపోయింది. వడగాలికి భయపడి పగలల్లా ప్రజలు ఇండ్లలోనే వుండిపోయారు.

ఎగువసభ ఎన్నికలు:

శాసనసభ నియోజక వర్గంలో 31 సీట్లకు 71 మంది పోటీ

44 గురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లుదాఖలు

హైదరాబాద్, జూన్ 12

శాసనసభ నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నుకోవలసిన 31 స్థానాలకూ 71 మంది నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ఏడుగురు స్త్రీలు.

నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరిదినం.

81 స్థానాల్లోను కాంగ్రెసు పార్టీ 21 స్థానాలకు పోటీ చేస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ నాలుగు స్థానాలకూ, సోషలిస్టుపార్టీ రెండు స్థానాలకూ పోటీ చేస్తున్నాయి.

44 గురు స్వతంత్రులు నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ముగ్గురు స్త్రీలున్నారు.

నామినేషన్ల పరిశీలన జూన్ 14 వ తేదీన జరుగుతుంది. 17 వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి రోజు. పోలింగ్ జూన్ 26 న జరుగుతుంది.

లెజిస్లేటివ్ కౌన్సిల్ మొత్తం 90 మంది సభ్యులతో ఏర్పడుతుంది.

రేవు అధికారులకు విశేషాధికారాలు

కేంద్రప్రభుత్వఅనుచితచర్య

మద్రాస్, జూన్ 12

రేవు కార్మికులు కనుక జూన్ 16 న సమ్మె ప్రారంభిస్తే, అవాంఛనీయ పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించాలనీ, సమ్మెను చట్టవిరుద్ధమని కూడా ప్రకటించాలనీ మద్రాసు, బొంబాయి, కలకత్తా రేవు అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు పంపినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్య అనుచితమని విమర్శిస్తూ రేవు కార్మికుల నాయకుడు శ్రీ ఆంథోనీ పిళ్ళై నేడొక ప్రకటన చేశారు.

ప్రభుత్వం వెంటనే రేవు కార్మికుల సమాఖ్యతో చర్చలు ప్రారంభించాలి

కలకత్తా, జూన్ 12

రేవు కార్మికుల సమాఖ్యతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలని కోరుతూ, కార్మికుల కోర్కెలను తీర్చటానికి రేవు అధికారులు నిరాకరించిందుననే ప్రస్తుత సమ్మె పరిస్థితి ఏర్పడినదని విమర్శిస్తూ పశ్చిమ బెంగాల్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ కాళీముఖర్జీ, శ్రీ దయారాయ్‌బేరీగార్లు నేడొక ప్రకటన చేశారు.

నీటి తగాదాలు

పాకిస్తాన్ అబద్ధ ప్రచారం

న్యూఢిల్లీ, జూన్ 12

నదులలోని నీటి ప్రవాహానికి సంబంధించిన వివరాలు, కాల్వల నుండి పారించుకొనే నీళ్ళ పరిమాణం మొదలగు అంశాలు తమకు తెలియజేయడంలేదని పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు నిజంకాదని నేడు భారత ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది. పత్రికా ప్రకటనలో ఇలా ఉంది:

"ఈ వివరాలు ఉభయులూ, పరస్పరం అందించాలని లోగడ ఒప్పందం జరిగింది. 67 మార్చి అఖరుకు ఒడంబడిక గడువు తీరింది. అంగుటపై పాకిస్తాన్ ప్రభుత్వం ఈ వివరాలు భారత ప్రభుత్వానికి పంపడం ఆపివేసింది. అయినా భారత

రేవు కార్మికులు

(గత తరువాయి)

ఇంకొకనెల ఆగవలెరా?

అధికారుల ప్రశ్న

కలకత్తా, జూన్ 12

కలకత్తా రేవు కమిషనర్ల అధ్యక్షుడు ప్రకటన చేస్తూ, కార్మికులు ఇంకొకనెల ఓపికపట్టివుండలేరా అని నేడు ప్రశ్నించారు. సమ్మె నిర్వహించే అనుచిత పత్రికా ప్రకటన చేస్తూ నేడాది కార్మికులు పనిచేసే సంస్థలో కార్మికులకు ఎప్పుడూ ఏదో కొన్ని ఇబ్బందులుండేవుంటాయనీ అటువంటి ఇబ్బందులు రేలఎత్తడమూ వాటిని పరిష్కరించడమూ అనేది నిత్యమూ జరుగుతూ ఉండేదేఅని అన్నారు. పైగా ప్రభుత్వము కార్మికుల కోర్కెల విషయం ఆలోచిస్తున్నదనీ, కాచరీ నివేదికలోని సూచనలపై ప్రభుత్వం జూలై 15 వ తేదీ నిర్ణయాలు ప్రకటిస్తుందని రవాణా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ వాగ్దానం చేశారనీ, కాబట్టి కార్మికులు లంకెవరకు ఓపికపట్టి ఉండాలనీ శ్రీ మైత్రా కోరారు కేంద్రపారిశ్రామిక న్యాయస్థానం జనవరి 30 న ఇచ్చిన తీర్పు అమల్లో వుంది కాబట్టి ఈలోగా కార్మికులు సమ్మెకట్టడం చట్టవిరుద్ధమని శ్రీ మైత్రా హెచ్చరించారు.

రేవులో ప్రభుత్వం ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 12

16 నుండి సమ్మె జరిగేపక్షంలో బొంబాయి, మద్రాసు, కలకత్తా రేవుల్లో ధాన్యం, నూనె, బొగ్గు మొదలగు ముఖ్యమయిన సరకులను ఓడలనుండి దింపడానికై ప్రభుత్వం తగు ఏర్పాట్లను చేస్తున్నదని తెలుస్తున్నది. ఇందుకై సైన్యంలోని సిబ్బందిని నియమించడానికై ప్రభుత్వం తగు కట్టుదిట్టాలు చేస్తున్నది.

బొంబాయి సోషలిస్టుల వైఖరి

బొంబాయి, జూన్ 11

జూన్ 14 వ తేదీనుంచి సమ్మె చేయాలని తలపెట్టిన బొంబాయి మున్సిపల్ కార్మిక సంఘానికి, కార్పొరేషన్ వారికి మధ్య సంప్రతింపులు ఈవేళ భగ్నమయ్యాయి.

సోషలిస్టుల నాయకత్వానగల బొంబాయి మున్సిపల్ కార్మికుల సంఘం కార్పొరేషన్‌ను బెదిరించి లొంగదీయాలని చూస్తున్నదని ఇది చాలా అనుచితమని ఈవేళ జరిగిన కార్పొరేషన్ సమావేశంలో మేయరు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్, ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ హాగరిస్‌గార్లు విమర్శించారు.

సమ్మె అన్నది కార్మికుల చేతిలోని ఆఖరు ఆయుధం కనుక, దానిని చిట్టచివరకు మాత్రమే ఉపయోగించాలనీ, కార్పొరేషన్ ఈ వివాదాన్ని సుధ్యవర్తిత్వానికి నిలిపివేయవలసినదనీ వారు విమర్శించారు.

విషాహార ఘటనల విచారణ

కేరళలో విచారణ ప్రారంభం

ఎర్నాకులం, జూన్ 12

విషాహార సంఘటనల విచారణ కమిటీ ఇక్కడ విచారణ ప్రారంభించింది. కొరట్టిక్కర గ్రామంలోనూ, తిరువనంతపురంలోనూ గత ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో విషాహారం వల్ల 7 గురు మరణించిన ఉదంతాలను గురించి నేడు విచారించారు.

ప్రవేశ పరీక్షలు

గుంటూరు జిల్లాలోని యాజమాన్యమున నున్న అన్ని హైస్కూలు వారాంతాలలోను ఈ సంవత్సరము క్రొత్తగా ఐదవ ఫారములో చేరదలచు విద్యార్థులందరకును 19-6-58 వ తేదీన తెలుగు, సెక్కలెంటు, 20-6-58, వ తేదీన జనరల్ సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షలు జరుపబడును. ఈ సంవత్సరము ఇవి తప్ప మరి పాఠశాలలోను ప్రవేశ పరీక్షలు జరుపబడవు.

సి. రామిరెడ్డి
సెక్రటరీ, గుంటూరు డిస్ట్రిక్టుబోర్డు కామన్ ఎగ్జామినేషన్సు, కొల్లిపర.

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎప్పుడు ఒక సీసా బర్గాయిన్స్ గ్రైప్ మిక్చర్ సిద్ధంగా వుంచుకోండి. వాయువు, వొప్పి, కడుపు మంట, అజీర్ణాదివ్యాధ వగైరాలుండి అది వెంటనే శమనం కలుగజేయును. అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.

బర్గాయిన్స్
గ్రైప్ మిక్చర్

ఇండియాలో తయారుచేసేవారు:
బర్గాయిన్ బర్‌బిడ్జెన్ అండ్ కో (ఇండియా)
25, దలాల్ వీధి, బొంబాయి—1.

స్టాకిస్టులు:
యస్. చిమన్‌లాల్ & కో
ప్రిన్సెస్ వీధి - బొంబాయి. 2

ప్రస్తుతానికి
ఉత్సాహ మిచ్చే పుస్తకం
— కాని, టి
అన్నివేళలా
ఉత్సాహ మిస్తుంది!

నేను టీనే
రచయితలకు, పఠితలకు కూడా
చేను స్నేహితుణ్ణి

పత్రికల ప్రముఖుల ప్రశంసలతో
6 పేజీలు

ఆంధ్రప్రభ
ఇద్దరు ప్రాణసఖులమధ్య విభేదం కొరకాకో ఆకర్షణ..అందుకనే రామాంజనేయయుద్ధం చూడాలి సిఫిస్తుంది.. డా. ఉచ్చమాంజ M.P. విజయవాడ.

ఆంధ్రపత్రిక
మంచిపద్యాలు శివగోపాలానికి ఇదొకవిందు. డా. టి.వి. యస్. చలపతిరావు. మ్యూజిక్ సర్జన్ విజయవాడ..

సినిమా
సాహిత్యము సంగీతము సేవచేసుకొని వచ్చినాయి. బన్నుసత్యానందం రాజమండ్రి..

ప్రజాసేవ
ఆంజనేయులుగారి పేరాసను మరువలేని అందులో రాజనాల కూడా ఎంతో చెప్పుకుంటాడు.. టి.ఎల్.ఎన్. రెడ్డి M.L.A. అనంతపురం

నాగేశ్వరి
అత్యుత్తమ పౌరాణిక చిత్రం. కడుపు నిండా నవ్వుకోవడం కోడూరి విలువపేటి. రాజమండ్రి..

కాళీపట్నం స్టూడియోస్ వారి
శ్రీ రామాంజనేయ యుద్ధం
దర్శకుడు... ఆచార్య
ఆంధ్ర.. శ్రీ కృష్ణ తేజ్.....
HARISHNA

సంపాదకవర్గం: పొట్టూరి హనుమంతరావు (అధ్యక్షుడు); కాళ్ళకూడ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున కాళ్ళకూడ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.